TGTEL/25/A0880

# నమస్తే భారత్

తెలుగు దినపత్రిక

NAMASTHE BHARAT TELUGU DAILY

విలేకరులు కావలెను
నమస్తే భారత్ తెలుగు దినపత్రిక
తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు,
నియోజకవర్గలు, మండలాల వారిగా విలేకర్లు కావలెను.
పొలిటికల్, ప్రజాసమస్యలు, అక్రమాలపై వార్త రాసే పట్టు కలిగిన
వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును.
9490617567 9490617666

మల్కాజిగిరి | సంపుటి : 01 | సంచిక : 15 | గురువారం, జనవరి 15 , 2026 | పేజీలు - 8 | వెల : రూ. 4 /-



## సంక్రాంతి, మాఘబిహు శుభాకాంక్షలు తెలిపిన

# ప్రధాని మోడీ

న్యూఢిల్లీ : ప్రధాని మోడీ ప్రజలకు మకరసంక్రాంతి, మాఘ బిహు మరియు పొంగల్ శుభాకాంక్షలు తెలిపారు. మకర సంక్రాంతి శుభ సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ.. భారతీయ సంస్కృతి –సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే నువ్వులు, బెల్లం తీపితో నిండిన ఈ పండుగ ప్రతి కుటుంబంలో ఆనందం,శ్రేయస్సు, విజయం నింపాలని కోరారు. సూర్యునిఆశీస్సులు ప్రజలందరిపైఉండాలని ఆయన ప్రార్థించారు. అస్సాంతో పాటు ఈశాన్య రాష్ట్రాలు నేడు మాఘ బిహు పండుగను జరుపుకుంటారు. ఈ సందర్భంగా ఆయన శుభాకాంక్షలు తెలిపారు. పొంగల్ పర్వదినం సందర్భంగా తమిళనాడు ప్రజలకు కూడా శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఈ పండగ రైతులు, వారి కుటుంబాల జీవితాల్లో ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉంది. ఈ పండగ మనల్ని పోషించే వారికి కృతజ్ఞతలు తెలియజేయడం, తద్వారా మన సమాజాన్ని బలోపేతం చేయడంతో పాటు ప్రజలు ఆత్మవిశ్వాసం, ఆశావాదాన్ని కలిగివుండాలని పేర్కొన్నారు. ఈసంవత్సరం ప్రజలందరికీ శ్రేయస్సు, సానుకూలత మరియు మంచి ఆరోగ్యం కలిగి ఉండాలని తెలిపారు.



## కేంద్ర మంత్రి నివాసంలో పొంగల్ వండిన

# ప్రధాని నరేంద్ర మోదీ

- కేంద్ర మంత్రి మురుగన్ నివాసంలో పొంగల్ వేడుకలు
- ప్రపంచవ్యాప్తంగా తమిళులకు శుభాకాంక్షలు తెలిపిన మోదీ
- తమిళనాడు సాంస్కృతిక వారసత్వాన్ని ప్రశంసించిన మోదీ

న్యూఢిల్లీ :ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పొంగల్ వంటకం తయారు చేశారు. ఢిల్లీలోని కేంద్ర మంత్రి మురుగన్ నివాసంలో జరిగిన పొంగల్ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ తొలుత పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పొంగల్ వండి, గోవులకు పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, రామ్మోహన్ నాయుడు తదితరులు పాల్గొన్నారు. పొంగల్ పండుగ సందర్భంగా తమిళనాడు ప్రజలకు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న తమిళులకు మోదీ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా ప్రధాని మోదీ రాష్ట్ర రైతులను, తమిళనాడు సాంస్కృతిక వారసత్వాన్ని ప్రశంసించారు. పొంగల్ పండుగ తమిళుల గొప్ప సంప్రదా యానికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ప్రియమైన భారతీయులారా, వణక్కం. పొంగల్ సందర్భంగా మీకు, మీ కుటుంబ సభ్యులకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.. అని మోదీ తన సందేశంలో పేర్కొన్నారు.



2వ పేజీలో...

# గూగుల్ తో ఆపిల్ జట్టు

- సిరి ఎఐ అప్గ్రేడ్ కోసం ఒప్పందం
- గుత్తాదిపత్యమేనని ఎలన్ మస్క్ ఆందోళన

వాషింగ్టన్ : దిగ్గజ టెక్ కంపెనీలు గూగుల్, ఆపిల్ మధ్య కీలక ఒప్పందం కుదిరింది. కృత్రిమమేధా (ఎఐ)కు సంబంధించి ఆపిల్ తన ఐఫోన్ వినియోగదారులకు వర్చువల్ అసిస్టెంట్ సిరిఃని మరింత శక్తివంతంగా మార్చేందుకు గూగుల్ ఎఐ సాంకేతికతను ఉపయోగించుకోనుంది. ఇందుకోసం ఇరు సంస్థలు దీర్ఘకాల భాగస్వామ్యాన్ని కుదుర్చుకున్నాయి. ఈ క్రమంలో గూగుల్ క్లౌడ్ టెక్నాలజీని ఆపిల్ వినియోగించుకోనుంది. దీనిపై టెస్లా అధినేత ఎలాన్ మస్క్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఒప్పందంతో టెక్నాలజీ రంగంలో గూగుల్ కు గుత్తాధిపత్యం లభిస్తోందని ఎక్స్ వేదికగా భగ్గుమన్నారు. గూగుల్ ఇప్పటికే ఆండ్రాయిడ్, క్రోమ్ ద్వారా టెక్నాలజీ రంగాన్ని నియంత్రిస్తోందని ఎలన్ మస్క్ పేర్కొన్నారు. తాజా ఒప్పందం వల్ల మరింత గుత్తాధిపత్యం సంక్రమిస్తుందన్నారు.



2వ పేజీలో...

## మహిళల వ్యక్తిత్వంపై దాడి చేయడం

# క్రూరత్వం

# వీసీ సజ్జనార్

హైదరాబాద్: మహిళల వ్యక్తిత్వంపై దాడి చేయడం క్రూరత్వమని, వారి గురించి దుష్ప్రచారం చేయడం నేరమని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ అన్నారు. వీసీ సజ్జనార్ తాజాగా మాట్లాడుతూ. మహిళల వ్యక్తిత్వంపై దాడి చేయడం క్రూరత్వమని, వారి గురించి దుష్ప్రచారం చేయడం నేరమన్నారు. మహిళలపై దుష్ప్రచారం, దాడులు చేయడమంటే వారి పురోగతిని అడ్డుకోవడమేనని అన్నారు.

సీపీ సజ్జనార్ ట్వీట్ వైరల్ : ప్రజా జీవితంలో విమర్శలు సహజమేనని. రాజకీయాలైనా, సామాజిక అంశాలైనా భిన్నాభిప్రాయాలు ఉండటం ప్రజాస్వామ్య లక్షణం అన్నారు సజ్జనార్× కానీ మహిళలపై వ్యక్తిగత దాడులు చేయడం, వారి చరిత్రను కించపరచడం, అసభ్య వ్యాఖ్యలు చేయడం విమర్శలు అనిపించుకోవు అని అన్నారు. అలాంటి చర్యలు కేవలం క్రూరత్వం మాత్రమేనని,మహిళా అధికారులపై ఉద్దేశపూర్వక దుష్ప్రచారం చేయడం అత్యంత ఆందోళనకరమైన విషయం అన్నారు. వారిని వ్యక్తిగతంగా దెబ్బతీయ డం, ప్రతిష్ఠను నాశనం చేయడం ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని సజ్జనార్ పేర్కొన్నారు.

మహిళా శక్తి – అపరిమితమైన గౌరవం: ఒక మహిళ ప్రభుత్వ ఉద్యోగి అయినా, ప్రైవేట్ ఉద్యోగి అయినా, లేదా గఅహిణి అయినా.. ఆమెకు అపరిమితమైన గౌరవం ఇవ్వాలి.



2వ పేజీలో...

## మరోమారు రాజ్యసభకు నో

## దిగ్విజయ్‌కు పార్టీ పరోక్ష

# సూచన



# అమెరికాలో చేరేది లేదు

## గ్రీన్‌ల్యాండ్ ప్రధాని జెన్స్ ఫ్రెడరిక్ నీల్సన్

కోపెన్‌హాగెన్,జనవరి14 : అమెరికాలో స్వాధీనంపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ బెదిరింపులపై గ్రీన్‌ల్యాండ్ స్పందించింది. తాము అమెరికాలో చేరబోమని, డెన్మార్క్ యూనియన్‌లోనే ఉంటామని గ్రీన్‌ల్యాండ్ ప్రధాని జెన్స్ ఫ్రెడరిక్ నీల్సన్ పేర్కొన్నారు. పరిస్థితి చాలా తీవ్రంగా ఉందని, తమ దేశాన్ని పూర్తిగా స్వాధీనం చేసుకునేందుకు అమెరికా బెదిరింపులకు దిగుతోందని మండిపడ్డారు. అమెరికానా, డెన్మార్కా ఎంపిక చేసుకోమంటే.. తాము డెన్మార్క్‌నే ఎంపిక చేసుకుంటామని స్పష్టం చేశారు. వాస్తవానికి గ్రీన్‌ల్యాండ్ డెన్మార్క్‌లో భాగమని జెన్స్ ఫ్రెడరిక్ పేర్కొన్నారు. కోపెన్‌హాగన్‌లో మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. డానిష్ ప్రధాని మెట్ ఫ్రెడరిక్‌సన్ కూడా ఈ సమావేశంలో పాల్గన్నారు.




2వ పేజీలో...

## మున్సిపోల్స్ కు గులాబీ దళం

# సన్నద్ధం

హైదరాబాద్, : మున్సిపల్ ఎన్నికలు జరగబోతున్న నేపథ్యంలో పార్టీ గుర్తులతో జరిగే ఎన్నికలను గులాబీ బాస్ కేసీఆర్ ప్రస్తావించడంతో..బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సీరియస్‌గా తీసుకుంటున్నారట. మున్సిపాలిటీ ఎన్నికల్లో మెజార్టీ మున్సిపాలిటీలను కైవసం చేసుకునేలా పక్కా ప్లాన్‌తో ముందుకు వెళ్తున్నారట.వచ్చే నెలలో మున్సిపల్ ఎన్నికలు జరగబోతున్నాయ్. పదవీకాలం ముగిసిన 117 మున్సిపాలిటీలు, 6 కార్పొరేషన్లలో ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేస్తోంది. అయితే ఈ మధ్యే జరిగిన పంచాయితీ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ మెజార్టీ సర్పంచులను గెలుచుకున్నా..4 వేలకు పైగా స్థానాలను గెలిచి బలమైన పోటీ ఇచ్చామని ప్రతిపక్ష బీఆర్ఎస్ చెబుతూ వస్తోంది.అయినా పంచాయతీ ఎన్నికల ఫలితాలపై గులాబీ బాస్ కేసీఆర్ సంతృప్తి వ్యక్తం చేయలేదని పార్టీ వర్గాలు చెప్తున్నాయ్. కాంగ్రెస్ పార్టీ కంటే ఎక్కువ సర్పంచ్ స్థానాలను గెలిచి ఉండాల్సిందని పార్టీ నేతలతో జరిగిన అంతర్గత సమావేశాల్లో కేసీఆర్ అభిప్రాయపడినట్లు తెలంగాణ భవన్ వర్గాల టాక్. పంచాయితీ ఎన్నికలు కనుక పార్టీ గుర్తుపై జరిగి ఉంటే..బీఆర్ఎస్ సత్తా ఏంటో కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలిసేదని కేసీఆర్ అన్నారట.గుర్తు లేకుండా జరిగిన ఎన్నికల్లోనే ప్రజలు అధికార పార్టీకి బుద్ధి చెప్పారని కేసీఆర్ ఇంటర్నల్ మీటింగ్‌లో కామెంట్ చేశారట.



2వ పేజీలో...

## తెలుగు రాష్ట్రాల్లో

# భోగి సంబరాలు

- భోగిమంటలు వేసిన రాష్ట్రాల ప్రజలు
- భోగి వేడుకల్లో పాల్గొన్న ప్రముఖులు

విజయవాడ,జనవరి14 : తెలుగు రాష్ట్రాల్లో భోగి సంబరాలు మొదలయ్యాయి. వేకువజామునే భోగిమం టలు వేసి ఆనందంగా పండగను ప్రారంభించారు. హైదరాబాద్ తదితర గ్రామాల్లో ఉదయమే భోగిమంటలు వేశారు. గేటెడ్ కమ్యూనిటీల్లో పెద్ద ఎత్తున భోగి జరుపుకున్నారు. ఏపీ వ్యాప్తంగా సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. మూడు రోజుల సంక్రాంతి పండుగలో తొలిరోజు భోగి సంబరాలు వైభవంగా జరిగాయి. బుధవారం తెల్లవారుజామున ఇంటి ముంగిళ్లలో భోగి సంబరాలు ఘనంగా నిర్వహించారు. భోగి మంటలు వేసుకుంటూ ఆటపాటలతో రాష్ట్ర ప్రజలు ఉత్సాహంగా గడిపారు . సూర్య భగవానుడు ధనస్సు రాశి నుంచి మకర రాశిలోకి ప్రవేశించే సమయాన్ని 'మకర సంక్రాంతి' అని అంటారు. ఈ పండుగకు సరిగ్గా ఒక రోజు ముందు 'భోగి' పండుగను జరుపుకుంటారు.

# తెలుగు రాష్ట్రాల్లో భోగి సంబరాలు



అలాగే భోగి రోజు సాయంకాలం సమయంలో బొమ్మల కొలువును కూడా జరుపుతారు. రాష్ట్ర వ్యాప్తంగా మంత్రులు, ఎమ్మెల్యేలు ఉత్సాహంగా భోగి సంబరాల్లో పాలుపంచుకున్నారు. విజయవాడలో సంక్రాంతి సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి. వివాన్ గేటెడ్ కమ్యూనిటీలో అత్యంత వైభవోపేతంగా భోగి సంబరాలు నిర్వహించారు. అటు ప్రముఖ పుణ్యక్షేత్రం ఇంద్రకీలాద్రి అమ్మవారి ఆలయంలో భోగి సంబరాలు అంబరాన్నంటాయి. తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం నారావారిపల్లెలో భోగి సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. సీఎం చంద్రబాబు నాయుడు స్వగ్రామం సొంత ఇంటి వద్ద భోగి పండుగ నేపథ్యంలో టెంకాయ, అరటి ఆకులతో ప్రత్యేక తోరణాలతో అలంకరించారు. పశ్చిమగోదావరి జిల్లాలోని భీమవరం పెదఅమిరంలో ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు నివాసం వద్ద భోగి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో రాజకీయ ప్రముఖులు, జిల్లా కలెక్టర్, ఎస్పీ, అధికారులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప సభాపతి భోగి మంటలు వెలిగించారు. ఏలూరూ సమీపంలోని దుగ్గిరాలలో నిర్వహించిన సంక్రాంతి వేడుకలలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పాల్గొన్నారు. ముందుగా ఎన్టీఆర్

మొదటిపేజీ తరువాయి...

విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఎమ్మెల్యే. ఆపై భోగి మంటలు వెలిగించి సంక్రాంతి సంబరాలను ప్రారంభించారు. విశాఖపట్నంలోని ఏయూ ఇంజనీరింగ్ కాలేజీ గ్రౌండ్‌లో మహా సంక్రాంతి సంబరాలు ప్రారంభమయ్యాయి. మాజీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు దంపతులు పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం భోగి మంటలు వేశారు. ఈ వేడుకల్లో పెద్దఎత్తున స్థానికులు పాల్గొన్నారు. ఈనెల 9 నుంచి 16 వరకు కాలేజీ గ్రౌండ్స్‌లో మహా సంక్రాంతి సంబరాలు జరుగనున్నాయి. ఏయూ ఇంజనీరింగ్ కాలేజీ గ్రౌండ్‌లో గ్రామీణ వాతావరణం ఉట్టిపడేలా సెట్టింగ్స్, సాంప్రదాయ బద్ధమైన నృత్యాలు అందరినీ ఆకట్టుకుంటున్నాయి. నెల్లూరు జిల్లాలో పెద్దఎత్తున భోగి సంబరాలు నిర్వహించారు. పలు ప్రాంతాల్లో నిర్వహించిన భోగి సంబరాల్లో మంత్రి నారాయణ, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ప్రజలతో కలిసి భోగి పండుగ జరుపుకోవడం ఆనందంగా ఉందని మంత్రి నారాయణ అన్నారు. ప్రజలందరూ అష్టయిశ్వర్యాలతో తులతూగాలని మంత్రి ఆకాంక్షించారు. విజయవాడలో భోగి మంటలతో సంక్రాంతి సంబరాలు ప్రారంభమయ్యాయి. వాడ వాడలా తెల్లవారుజాము నుంచే ప్రజలు భోగి మంటలు వేశారు. ఎంపీ కేశినేని శివనాథ్ ఆధ్వర్యంలో భోగి వేడుకలు నిర్వహించారు. ఎంపీ శాస్త్రోక్తంగా పూజలు చేసి భోగి మంటలు వెలిగించారు. ఈ వేడుకల్లో టీడీపీ నేతలు గద్దె అనురాధ, బొప్పన భవకుమార్ తదితరులు పాల్గొన్నారు. గత ప్రభుత్వంలో జగన్ ఫొటోతో ముద్రించిన పాస్ పుస్తకాలను భోగి మంటల్లో వేశారు టీడీపీ నేతలు. గంగిరెద్దులు, హరిదాసు కీర్తనలతో తెలుగు మహిళలు సందడి చేశారు. విజయవాడ గొల్లపూడిలో నిర్వహించిన సంక్రాంతి సంబరాలలో రాష్ట్ర సమాచార శాఖ మంత్రి పార్థసారథి పాల్గొన్నారు. వేడుకలలో పాల్గొనేందుకు వచ్చిన మంత్రికి మైలవరం శాసనసభ్యుడు వసంత కృష్ణ ప్రసాద్, స్థానిక నాయకులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆస్తి పత్రాలపై గత ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి ఫొటోతో రూపొందించిన జీవో కాపీలను స్థానిక రైతులు, మంత్రి, ఎమ్మెల్యే కలిసి భోగి మంటలలో వేసి తగలబెట్టారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో రాష్ట్రం సస్యశ్యామలంగా ఉందని మంత్రి పార్థసారథి తెలిపారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని ప్రపంచమంతా గుర్తిస్తోందన్నారు. వైసీపీ నాయకులకు రాష్ట్రంలో అభివృద్ధి కనిపించకపోవడం సిగ్గుచేటు అంటూ మంత్రి పార్థసారథి మండిపడ్డారు. రాష్ట్ర ప్రజలందరికీ భోగి పండుగ శుభాకాంక్షలు తెలిపారు హోంమంత్రి అనిత. అనకాపల్లి జిల్లాలోని నక్కపల్లి మంత్రి నివాసం వద్ద కుటుంబ సమేతంగా భోగి వేడుకలో అనిత పాల్గొన్నారు. భోగి పర్వదినం సందర్భంగా హోంమంత్రి నివాసం కోలాహలంగా మారింది. సంస్కృతీ సంప్రదాయాలు ఉట్టిపడేలా భోగి వేడుకలు నిర్వహించారు. భోగి పండుగ వ్యవసాయ సంస్కృతికి ప్రతీకగా, రైతు జీవితంతో విడదీయరాని పండుగ అని అనిత అన్నారు. పాత కష్టాలను వదిలి.. కొత్త ఆశలు, ఆకాంక్షలతో ముందుకు సాగాలని తెలిపారు. ఈ భోగి పండుగ రాష్ట్ర ప్రజలకు మంచి ఫలితాలు తీసుకురావాలని, ప్రతి కుటుంబంలో ఆనందం,
ఆరోగ్యం, సమృద్ధి వెల్లివిరియాలని ఆకాంక్షించారు. రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు అహర్నిశలు శ్రమిస్తూ పాలన సాగిస్తున్నారని హోం మంత్రి పేర్కొన్నారు. కుటుంబసభ్యులతో కలిసి ఆమె భోగి మంటలు వేసి సందడి చేశారు. అనంతరం గో పూజ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. వేడుకల్లో ఏర్పాటు చేసిన కేరళ డప్పులను మంత్రి అనిత కొద్దిసేపు వాయించి అందరిలో ఉత్సాహం నింపారు

## నేడు,రేపు మహిళలకు ఉచితంగా 8 పాస్ పోర్టు సైజు ఫోటోలు

**-ఈ అవకాశాన్ని మహిళామణులందరు వినియోగించుకోవాలి**

**-ఎస్వీఆర్ ఫోటో ఫ్యాక్టరీ అధినేత డాక్టర్ ఏల్పుల వెంకటేష్**



మంథని, జనవరి 14: మంథని పట్టణం గాంధీచౌక్ లోని ఎస్వీఆర్ ఫోటో ఫ్యాక్టరీ ఆధ్వర్యంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని గురు, శుక్రవారాలు రెండు రోజులపాటు
మహిళలందరికీ 8 పాస్ పోర్టు సైజు ఫోటోలను ఉచితంగా అందించనున్నారు. తాను సంపాదించిన కొంత మొత్తాన్ని సమాజ సేవకు ఖర్చు చేస్తున్నానని అందులో భాగంగా మహిళామణులందరికీ రెండు రోజులపాటు ఉచితంగా ఎనిమిది పాస్పోర్ట్ సైజు ఫోటోలను అందిస్తున్నట్లు ఎస్వీఆర్ ఫోటో ఫ్యాక్టరీ
అధినేత డాక్టర్ ఏల్పుల వెంకటేష్ తెలిపారు. ఈ రెండు రోజుల పాటు ఉదయం 10 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు ఈ అవకాశాన్ని కల్పించనున్నామన్నారు. కావున మహిళమణులందరూ సద్వినియోగం చేసుకోవాలని వెంకటేష్ కోరారు.

## వి బి జి రాంజీ పథకాన్ని రద్దు చేయాలి

**-19న జరిగే నిరసన కార్యక్రమంలో కార్మిక కర్షకులు పాల్గొనాలి**

**-వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్**



మంథని,జనవరి 14: కేంద్ర ప్రభుత్వం గాంధీ పేరుతో ఉన్న జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని రద్దుచేసి వి బి జి రాంజీ పథకాన్ని తీసుకువచ్చిందని, ఈ పథకం అమలయితే గ్రామీణ ప్రాంతంలో పేదలు పని హక్కును కోల్పోతారని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ అన్నారు.బుధవారం మంథని మండలం లక్కేపూర్ గ్రామంలో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శబూడిద గణేష్ మాట్లాడుతూ ఈ పథకానికి నిధులు తగ్గించి పనులను కాంట్రాక్టర్లకు అప్పజెప్పి కూలీలతో కాకుండా యంత్రాల ద్వారా పనిచేస్తారని అన్నారు. దీనివల్ల వ్యవసాయ కార్మికులకు పని దొరకని పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతంలో ఉపాధి లేకుండా చేస్తున్న ఈ పథకాన్ని ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలని, జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని కొనసాగించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.19న జరిగే నిరసన కార్యక్రమంలో కార్మిక కర్షకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు వ్యవసాయ కూలీలు పాల్గొన్నారు.

# కామారెడ్డి జిల్లాలో దారుణ ఘటన

కామారెడ్డి,జనవరి14 : మాచారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఐదు గ్రామాలలో గ్రామ సర్పంచ్‌లు.. సుమారు 600 కుక్కలను చంపి పూడ్చేశారు. ఈ ఘటన సంచలనం రేపుతోంది. పాల్వంచ, ఫరీద్‌పేట, బండరామేశ్వర్ పల్లి, భవాని పేట్, వాడి గ్రామ పంచాయతీ పరిధిల్లో ఉండే వీధి కుక్కలకు విష ఇంజక్షన్లు, గుళికలు పెట్టి హతమార్చినట్టుగా జంతు ప్రేమికులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుతో.. పాతిపెట్టిన శునకాల మృతదేహాలను జేసీబీ సాయంతో వెలికితీసి.. వెటర్నరీ డాక్టర్ల ఆధ్వర్యంలో పోస్టుమార్టం నిర్వహించారు. కుక్కల మృతిపై స్టే అనిమల్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా మేనేజర్ మాట్లాడుతూ.. తమకు తెలిసిన సమాచారం మేరకు ఆయా గ్రామాలలో పర్యటించి సుమారు 5 ఊర్లలో 600 కుక్కలను విష ఇంజక్షన్లు, గుళికలతో చంపివేసి గ్రామ శివారులో పాతిపెట్టినట్లుగా ఆనవాళ్లు లభించినట్లు తెలిపారు. సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో కుక్కలను గ్రామాల నుంచి తరిమేస్తామంటూ కొందరు

### 600 కుక్కలను హతమార్చి పాతిపెట్టిన సర్పంచ్‌లు
### జంతు ప్రేమికుల ఫిర్యాదుతో వెలికితీసి పోస్ట్‌మార్టమ్

సర్పంచ్‌లు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చుకునేందుకు ఇలా మూగజీవులను చంపడం ఎంతవరకు సమంజసమని జంతు ప్రేమికులు ఆవేదన వ్యక్తం చేశారు. కుక్కలకు రేబిస్ వ్యాధి రాకుండా ముందస్తుగా ఇంజక్షన్ ఇవ్వాలని సూచించారు. జంతువుల పట్ల ప్రేమగా ఉండాలి తప్ప.. వాటిని హతమార్చడం ఎంతవరకు సమంజసమని అనిమల్ లవర్స్ ప్రశ్నించారు.
అనంతరం.. ఈ విషయమై స్థానిక మాచారెడ్డి పోలీస్ స్టేషన్‌లో సంబంధిత సర్పంచ్‌లపై ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. గ్రామ సర్పంచ్‌లు, పంచాయతీ అధికారులైన సెక్రెటరీలు కలిసే శునకాలను చంపివేసినట్లుగా ప్రాథమికంగా నిర్ధారించినట్లు పేర్కొన్నారు. మాచారెడ్డి ఎస్ఐ అనిల్ స్పందిస్తూ.. సదరు ఐదు గ్రామాల సర్పంచులపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## మహిళా ఐఎఎస్‌పై అసభ్య కథనాలు టీవీ ఛానల్ జర్నలిస్టుల అరెస్ట్

హైదరాబాద్,జనవరి14 : తెలంగాణలో ఓ మహిళా ఐఏఎస్ అధికారిని కించపరిచేలా వార్తలు ప్రసారం చేసిన కేసులో సెంట్రల్ క్రైమ్ స్టేషన్ పోలీసులు దూకుడు పెంచారు. తెలంగాణ ఐఏఎస్ అధికారుల సంఘం తరఫున సీనియర్ ఐఏఎస్ అధికారి జయేశ్ రంజన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పలు డిజిటల్ మీడియా, యూట్యూబ్ ఛానల్స్‌పై సీసీఎస్ పోలీసులు కేసు నమోదు చేశారు. తాజాగా ఈ కేసుకు సంబంధించి ఓ ఛానల్ ఇన్‌పుట్ ఎడిటర్‌తో పాటు ఇద్దరు రిపోర్టర్లను అరెస్ట్ చేశారు. కుటుంబంతో కలిసి విదేశాలకు వెళ్తుండగా ఇన్‌పుట్ ఎడిటర్‌ను అదుపులోకి తీసుకున్నారు పోలీసులు. అలాగే.. మహిళా ఐఏఎస్‌ను కించపరిచే విధంగా 44 యూట్యూబ్ ఛానల్స్ కథనాలు ప్రసారం చేసినట్లు పోలీసులు గుర్తించారు. ఈ క్రమంలో ఆయా యూట్యూబ్ ఛానళ్లపై చర్యలకు రంగం సిద్ధమైంది. ఛానల్స్ బాధ్యులను గుర్తించి అరెస్ట్ చేసేందుకు సీసీఎస్ పోలీసుల సమాయత్తమవుతున్నారు. ఇప్పటికే పలువురిని పోలీసులు గుర్తించారు. ఈ కేసులో పోలీసుల దూకుడుతో పలువురు యూట్యూబ్ ఛానల్స్ నిర్వాహకులు అజ్ఞాతంలో ఉన్నట్లు సమాచారం. కాగా.. సీఎం ఫొటో మార్ఫింగ్, మహిళా ఐఏఎస్‌పై అసభ్యకర కథనాలపై తెలంగాణ ప్రభుత్వం సిట్‌ను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి ఆదేశాల మేరకు 8 మంది సభ్యులతో కూడిన సిట్‌ను ఏర్పాటు చేశారు. హైదరాబాద్ పోలీస్ కమిషనర్ విసి.సజ్జనార్ పర్యవేక్షణలో ఈ బృందం పనిచేస్తోంది. దర్యాప్తు వేగంగా పూర్తి చేసి ఛార్జ్‌షీట్ దాఖలు చేయాలని ఆదేశాలు జారీఅయ్యాయి. మరోవైపు మహిళా అధికారిపై అసభ్యకర కథనాలను మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సీతక్క తీవ్రంగా ఖండించారు. అలాగే ఐఏఎస్, ఐపీఎస్ అసోసియేషన్లు కూడా ఈ వ్యవహారంపై సీరియస్ అయ్యాయి. ఇలాంటి వార్తలు అధికారుల మనోభావాలను దెబ్బతీస్తాయని, చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు.

### తిరుమలనగర్ ఎక్స్టెన్షన్ కాలనీ సంక్షేమ సంఘం 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

**ముఖ్య అతిథిగా కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్**

మేడ్చల్ : హెచ్ బి కాలనీ డివిజన్ తిరుమలనగర్ ఎక్స్టెన్షన్ కాలనీ సంక్షేమ సంఘం వారి 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా క్యాలెండర్ ను ఆవిష్కరించిన కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి అనంతరం ప్రభుదాస్ మాట్లాడుతూ కాలనీకి సంబందించి ఏ సమస్య ఉన్నా నా దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కారం చేస్తానని డివిజన్ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషిచేస్తానని అన్నారు వెల్ఫేర్ అసోసియేషన్ వారు ముఖ్య అతిథులను శాలువాతో సత్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు మాచర్ల నర్సింహ సెక్రటరీ పావని మల్లేష్ గౌడ్ పూసల బ్రహ్మచారి కనకరాజు స్వయంప్రకాష్ శ్రీను నవీన్ గౌడ్ చంద్రశేఖర్ గౌడ్ దండెం నరేందర్ తదితరులు పాల్గొన్నారు

## మంథని శ్రీ చెన్న పర్వతాల మల్లన్న స్వామి దేవాలయంలో బోనాల వేడుకలు



మంథని ప్రతినిధి,జనవరి 14: మంథని పట్టణంలోని భగత్‌నగర్‌లోని శ్రీ చెన్న పర్వతాల మల్లన్న స్వామి దేవాలయంలో భక్తులు బుధవారం బోనాల వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఒగ్గు పూజారులు పసుపు బండారి, డోలు వాయిద్యాల మధ్య శ్రీ మల్లన్న స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించగా వార్డులోని మహిళ లంతా స్వామి వారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకు న్నారు.
మల్లన్న స్వామి బోనాల సందర్భంగా శివసత్తుల పూనకాలతో ఆలయ ప్రాంగణమంతా సందడిగా మారింది. ఈ సందర్భంగా పట్టణంలోని ఆయా వార్డులకు చెందిన భక్తులు స్వామి వారిని దర్శిం చుకొని పూజలు నిర్వహించుకోవడంతో సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో భగత్‌నగర్ వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## మహిళల వ్యక్తిత్వంపై దాడి చేయడం క్రూరత్వం

మొదటిపేజీ తరువాయి...

నేటి మహిళ అన్ని రంగాల్లో ముందువరుసలో ఉండి నాయకత్వం వహిస్తోంది. పాలనలో, పోలీసు శాఖలో, శాస్త్ర సాంకేతిక రంగంలో, మీడియా రంగం సహా పలు రంగాల్లో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారు. ఒకవైపు ఇంటి పనులు, మరోవైపు ఉద్యోగం చేయడం× ఈ రెండింటినీ బ్యాలెన్స్ చేస్తూ ఎన్నో కనిపించని బాధ్యతలను భుజాన వేసుకుని మహిళలు కుటుంబాన్ని, సమాజాన్ని ముందుకు తీసుకెళుతున్నారని చెప్పారు. ఇలాంటి మహిళలపై దాడులు చేయడం అంటే సమాజ ప్రగతిపై దాడి చేయడమేనని సజ్జనార్ అన్నారు.
భారతీయ సంసఅత్కి, సామాజిక బాధ్యత : మన భారత సాంప్రదాయం ఎప్పుడూ ఒకే సందేశాన్ని ఇస్తుందని.. "యత్ర నార్యస్తు పూజ్యంతే రమంతే తత్ర దేవత్ణా" (ఎక్కడ మహిళలు పూజింపబడతారో, అక్కడ దేవతలు కొలువై ఉంటారు) అని సజ్జనార్ తన ట్వీట్లో గుర్తు చేశారు.
మహిళలకు గౌరవం ఉన్న చోటే సుభిక్షంగా ఉంటుంది. కానీ దురదఅష్టవశాత్తు నేడు టీవీ చర్చలు,
సోషల్ మీడియా పోస్టులు, కథనాల పేరుతో మహిళలపై జరుగుతున్న దూషణలు అసహ్యకరంగా మారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలను గౌరవించని సమాజం తన భవిష్యత్తును కోల్పోతుందని, దేశాన్ని ముందుండి నడిపిస్తున్న మహిళలను కించపరచడం దేశానికే పెద్ద నష్టం అని హెచ్చరించారు.
ఇక సహించబోము : మహిళలపై జరుగుతున్న అవమానం, వివక్ష, చరిత్ర హననాన్ని ఇకపై ఎంతమాత్రం సహించబోం అని సజ్జనార్ స్పష్టమైన సందేశం ఇచ్చారు. ఇక సామాజిక మాధ్యమాల్లో బాధ్యతారాహి త్యంగా ప్రవర్తించేవారు, మహిళలపై వ్యక్తిగతంగా దుష్ప్రచారం చేసేవారు చట్టం ముందు దోషులుగా నిలబడాల్సిందే అన్నారు. భవిష్యత్తు మహిళలదే అని, ఆ భవిష్యత్తు పరస్పర గౌరవంతోనే నిర్మితమవుతుంది కానీ, అవమానాలతో కాదు అని సజ్జనార్ సూచించారు.

## గూగుల్ తో ఆపిల్ జట్టు

మొదటిపేజీ తరువాయి...

ఓ రకంగా ఎలాన్ మస్క చెందిన గ్రోక్కు కూడా ఈ ఒప్పందం ఎదురుదెబ్బగా టెక్ విశ్లేషకులు భావిస్తున్నారు. గతంలో ఓపెన్ఎఐ తోనూ ఆపిల్ జట్టు కట్టినప్పుడు ఎలనమస్క్ ఇదే తరహా ఆందోళన వెలిబుచ్చారు. సిరి, ఇతర ఆపిల్ ఇంటెలిజెన్స్ టూల్స్ చాట్ జిపిటిని ఆప్షనల్ ఫీచర్గా ఇవ్వడాన్ని ఆయన వ్యతిరేకించారు. ఆపిల్ విధానాలు ప్రత్యర్థుల ఎదుగుదలకు అవరోధంగా మారుతున్నాయంటూ ఆందోళన వ్యక్తం చేశారు. దీని పై దావా కూడా వేశారు. ఈ ఒప్పంద సహకారం ఆపిల్ వినియోగదారులకు సరికొత్త, వినూత్నమైన అనుభవాలను అందిస్తుందని ఇరు సంస్థలు ఒక సంయుక్త ప్రకటనలో తెలిపాయి. దీంతో ఆపిల్ ఉత్పత్తులు, జెమిని మోడళ్లు క్లౌడ్ టెక్నాలజీ ఆధారంగా పని చేయనున్నాయి. దీనివల్ల ఆపిల్ ఎఐ సిరి మరింత మెరుగవ్వనుంది. ఇది ఆపిల్ సిరి మరింత శక్తిమంతం చేయనుంది. కాగా.. ఆపిల్ గోప్యతా ప్రమాణాలు కొనసాగుతాయని ఆ సంస్థ పేర్కొంది. ఈ ఒప్పందంతో గూగుల్ సామర్థ్యాన్ని తన సొంత సాంకేతిక అందుకోలేదని ఆపిల్ ఒప్పుకున్నట్లయ్యిందని ఐడిసి విశ్లేషకుడు ఫ్రాన్సిస్కో జెరోనిమో పేర్కొన్నారు. సాధారణంగా ఆపిల్ తన ఉత్పత్తుల్లో వాడే ప్రతి సాంకేతికతపై పూర్తి నియంత్రణను కోరుకుంటుందని.. కానీ ప్రస్తుత మార్కెట్ పోటీని తట్టుకోవడానికి ఆపిల్ తన పాత విధానాన్ని పక్కన పెట్టి ఈ ఆచరణాత్మక నిర్ణయం తీసుకుందన్నారు. కాగా.. గూగుల్, ఆపిల్ ఒప్పందం విలువను ఆయా సంస్థలు వెల్లడించలేదు,

## అమెరికాలో చేరేది లేదు

మొదటిపేజీ తరువాయి...

అమెరికా ఉపాధ్యక్షుడు జెడి వాన్స్, విదేశాంగ కార్యదర్శి మార్క్ రూబియోలతో డెన్మార్క్, గ్రీన్‌ల్యాండ్ విదేశాంగ మంత్రులు బుధవారం జరగనున్న ఉన్నత స్థాయి చర్చలకు ముందు ఈ వ్యాఖ్యలు వెలువడ్డాయి. గ్రీన్‌ల్యాండ్‌పై బెదిరింపులను తగ్గించడం, దెబ్బతిన్న సంబంధాలను పునరుద్ధరించడం ఈ చర్చల లక్ష్యమని పేర్కొన్నారు. ట్రంప్ బెదిరింపులు ,ఆర్థిక ఒత్తిడి లేదా సైన్యాన్ని ప్రయోగించడం ద్వారా గ్రీన్‌ల్యాండ్‌ను స్వాధీనం చేసుకునేందుకు ట్రంప్ యత్నిస్తున్న సంగతి తెలిసిందే.

## మరోమారు రాజ్యసభకు నో

మొదటిపేజీ తరువాయి...

భోపాల్,జనవరి14 : కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మధ్యప్రదేశ్ మాజీ సీఎం దిగ్విజయ్ సింగ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. మూడోసారి రాజ్యసభకు పోటీ చేయడం లేదని చెప్పారు. ఏప్రిల్ 2026లో ఆయన పదవీకాలం ముగియనున్నది. అయితే మధ్యప్రదేశ్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ ఎస్సీ శాఖ అధ్యక్షుడు ప్రదీప్ అహిర్‌వార్ నుంచి అభ్యర్థన రావడం వల్ల దిగ్విజయ్ తన రాజ్యసభ సీటును త్యాగం చేయబోతున్నట్లు తెలుస్తున్నది. షెడ్యూల్ కులాలకు చెందిన నేతను ఎగువ సభకు పంపాలని భావిస్తున్నట్లు ప్రదీప్ తెలిపారు. జనవరి 13వ తేదీన ప్రదీన్ ఓ లేఖ రాశారు. సామాజిక న్యాయం కోసం మధ్యప్రదేశ్ నుంచి రాజ్యసభకు కాంగ్రెస్ సీటుపై ఓ దళితుడిని పంపాలని భావిస్తున్నట్లు ఆ లేఖలో పేర్కొన్నారు. మధ్యప్రదేశ్‌లో ఎస్సీలు 17 శాతం ఉన్నట్లు తెలిపారు. రాజ్యసభను వదిలేది నా చేతుల్లో లేదని, కానీ తన రాజ్యసభ సీటును ఖాళీ చేస్తున్నానని దిగ్విజయ్ ఓ ప్రశ్నకు సమాధానం ఇచ్చారు. 2014 నుంచి ఆయన రాజ్యసభ సభ్యుడిగా ఉన్నారు. మధ్యప్రదేశ్ సీఎంగా యాన రెండు సార్లు బాధ్యతలు నిర్వర్తించారు.

## మున్సిపోల్స్ కు గులాబీ దళం సన్నద్ధం

మొదటిపేజీ తరువాయి...

పార్టీ గుర్తులతో ఎన్నికలు జరిగి ఉంటే ఫలితాలు మరోలా ఉండేదని ఓ రకంగా ఛాలెంజ్ చేసిన కేసీఆర్..ఇప్పుడు పార్టీ గుర్తులతో జరుగబోతున్న మున్సిపల్ ఎన్నికలపై స్పెషల్ కాన్సన్‌ట్రేషన్ పెట్టారట.మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను మించి కాకపోయినా ఆ పార్టీతో సరిసమానంగానైనా స్థానాలను గెలవాలన్న పట్టుదలతో ముందుకు వెళ్తోందట బీఆర్ఎస్. కేటీఆర్ మున్సిపల్ ఎన్నికలపై సీరియస్‌గా దృష్టి పెట్టారట. అందుకే ఉమ్మడి జిల్లాల వారిగా సమీక్షా సమావేశాలు నిర్వహిస్తూ పార్టీ నేతలకు మున్సిపల్ ఎన్నికలపై దిశానిర్దేశం చేస్తున్నారట.మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ వచ్చాక
బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కూడా పార్టీ ముఖ్య నేతలతో కీలక సమావేశం నిర్వహిస్తారని తెలంగాణ భవన్ వర్గాలు చెబుతు న్నాయి. పార్టీ గుర్తులతో ఎన్నికలు జరిగితే సత్తా చాటేవాళ్లమన్న తమ అధినేత నమ్మకాన్ని నిలబెట్టేలా మున్సిపల్ ఎన్నికల్లో గౌరవప్రదమైన స్థానాలను గెలుచుకునేలా కేటీఆర్ గ్రౌండ్ వర్క్ స్టార్ట్ చేశారట.రెండేళ్ల కాంగ్రెస్ పాలనపై తెలంగాణ ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, రేవంత్ రెడ్డి సర్కార్‌పై ఆగ్రహంగా ఉన్నారని బీఆర్ఎస్ భావిస్తోందట.

గురువారం
జనవరి 15, 2026

నమస్తే భారత్
తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY



## ఉపాధి హక్కును హరించే

# ‘జీ--రామ్--జీ’ బిల్లు రద్దు చేయాలి

### వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు శ్రీరాములు



**తుగ్గలి జనవరి 14 ( నమస్తే భారత్)** :తుగ్గలి మండల పరిధిలోని ఉప్పర్ల పల్లె గ్రామంలో“జీ--రామ్--జీ’పథకాన్ని అమలు చేయాలనే జీవోను భోగి మంటలలో వేసి నిరసన తెలిపారు,కేంద్ర బీజేపీ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ను రద్దు చేస్తూ, ఉపాధిని హరించే ‘జీ--రామ్--జీ అనే నూతన బిల్లును లోక్‌సభలో బలవంతంగా ఆమోదింపజేసిందని వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు శ్రీరాములు, మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం గ్రామీణ పేదలు, వ్యవసాయ కార్మికులు, కూలీలకు చేసిన నమ్మకద్రోహమన్నారు. ఇది దేశ ప్రజాస్వామ్య చరిత్రలో మరో చీకటి రోజని మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం ప్రజల పోరాటాల ఫలితంగా సాధించుకున్నామన్నారు. ఈ చట్టం ప్రకారం పని అడిగితే పని ఇవ్వాల్సిందేనని చట్టంలో ఉందని అలాంటి హక్కు గల చట్టాన్ని రద్దు చేసి, ఉపాధిని కేంద్ర ప్రభుత్వ ఇచ్చే భిక్షగా మార్చడం ఈ బిల్లులోని అసలు ఉద్దేశ్యమని తెలియజేశారు. ఈ బిల్లును పార్లమెంటులో చర్చ లేకుండా ప్రజాస్వామ్య సంప్రదాయాలను తుంగలో తొక్కి ఆమోదించారని విమర్శించారు.ప్రతిపక్షాలకు మాట్లాడే సమయం ఇవ్వకుండా బిల్లును ఆమోదించారని ఆయన విమర్శించారు. ప్రతిపక్షాలు సెలక్ట్ కమిటీకి పంపాలన్న డిమాండ్‌ను తిరస్కరించారన్నారు. గాంధీ పేరు భరించలేని శక్తులే, ఆయన ఆలోచనలతో రూపుదిద్దుకున్న ఉపాధి హక్కును హత్య చేశాయని, ‘జీ--రామ్--జీ’ పేరుతో తెచ్చిన కొత్త చట్టం ద్వారా ఉపాధి హామీని హక్కు నుంచి తీసేసి, కేంద్ర ప్రభుత్వ దయపై ఆధారపడే పథకంగా దిగజార్చారని ఆయన విమర్శించారు. రైతాంగ ఉద్యమం ఇచ్చిన స్ఫూర్తితో పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఉపాధి హక్కు రక్షణ కోసం ట్రేడ్ యూనియన్లు, రైతు సంఘాలు, ప్రజా సంఘాలు, ప్రజాస్వామ్యవాద శక్తులతో గ్రామీణ పేదల ఉపాధి హక్కును కాపాడేందుకు ఐక్య ఉద్యమాలు ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మికులు నాగేంద్ర, నారాయణ, నాగరాజు, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## పత్రికా స్వేచ్ఛపై ప్రభుత్వ దాడిని నిరసిస్తూ

# జర్నలిస్టులు ఆధ్వర్యంలో ఆందోళన



**నమస్తే భారత్ :-తొర్రూరు:**సమాజానికి మూల స్తంభమైన మీడియా ప్రతినిధులపై రాజకీయ కక్షలు సరికాదని ఐజేయు జాతీయ కమిటీ సభ్యుడు దూలం శ్రీనివాస్ అన్నారు. అధికారులు, మంత్రుల వ్యవహారంపై వార్తా కథనం వెలువరించిన ఎన్ టీవీ మీడియా ప్రతినిధులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ జర్నలిస్టుల ఆధ్వర్యంలో బుధవారం డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనం ఎదుట జాతీయ రహదారిపై నిరసన తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వ తీరును నిరసిస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా దూలం శ్రీనివాస్ మాట్లాడుతూ..ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించినందుకు పత్రికలు, చానళ్లపై ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు దిగడం సరైనది కాదన్నారు. నిజాలు నిర్భయంగా రాసే, చూపించే మీడియా సంస్థలపై టెర్ర రైజ్ చేసే ధోరణులను ప్రజాస్వామిక వాదులందరూ ఖండించాలన్నారు. ప్రజా వ్యతిరేక పాలనపై ప్రతిపక్షాలు, సమాచార మాధ్యమాలు గొంతుకను వినిపించే హక్కు లేకుండా చూడటం నియంత పాలనేనని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్టీవీ ఇన్ పుట్ ఎడిటర్ దొంతు రమేష్ ను ఎయిర్ పోర్ట్ లో అక్రమంగా అరెస్టు చేయడం ఆక్షేపణీయమన్నారు. పత్రికా స్వేచ్ఛ రాజ్యాంగం కల్పించిన హక్కు అని, హక్కులను కాలరాసేలా ప్రభుత్వం దిగజారుడు కుట్రలు చేస్తుందన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించే మీడియా సంస్థలపై దాడులను ప్రజాస్వామిక వాదులు, అన్ని వర్గాల ప్రజలు ముక్తకంఠంతో ఖండించాలన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో టియు డబ్ల్యూజే జిల్లా కోశాధికారి బిజ్జాల వెంకటరమణ, టీయూడబ్ల్యూజే (143) జిల్లా ఉపాధ్యక్షుడు నారాయణ రాజు, ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి నాయక్, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు భాస్కర్, ఇమ్మడి రాంబాబు, ఎనగందుల సంతోష్, పంజాల శ్రీకాంత్, మెరుగు రమేష్,అంకం సురేష్, శ్రీకాంత్, విక్రమ్ కుమార్, ఆంజనేయులు, దయాకర్, రామకృష్ణ, రామ్మూర్తి, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీదేవుని పల్లిలో

# బోగీ మంటలతో పండుగ సంబరాలు

### యువత--గ్రామ పెద్దల పాల్గొనడంతో భోగీ మంటల కార్యక్రమం విజయవంతం





**షాద్ నగర్ జనవరి14,నమస్తే భారత్:**లక్ష్మీదేవుని పల్లి గ్రామంలో బోగీ పండుగను పురస్కరించుకొని బోగీ మంటల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామంలో సంప్రదాయబద్ధంగా బోగీ మంటలు వేసి, పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువతతో పాటు గ్రామ పెద్దలు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని పండుగకు ప్రత్యేక శోభను తీసుకువచ్చారు. పాతదాన్ని విడిచిపెట్టి, కొత్త ఆశయాలతో ముందుకు సాగాలని సూచించే బోగీ పండుగ ప్రాముఖ్యతను ఈ సందర్భంగా గ్రామ పెద్దలు వివరించారు. బోగీ మంటల చుట్టూ గ్రామస్తులు సమూహంగా చేరి, సంప్రదాయ పద్ధతుల్లో పండుగను జరుపుకోవడం ద్వారా గ్రామ ఐక్యతను చాటుకున్నారు. యువత సైతం పెద్దలతో కలిసి ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొనడం విశేషం. ఈ బోగీ పండుగ కార్యక్రమం లక్ష్మీదేవుని పల్లి గ్రామంలో సాంస్కృతిక సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిందని గ్రామస్తులు పేర్కొన్నారు.

## భూపతిరాజు

# లక్ష్మీనరసరాజు చిరస్మరణీయుడు

### - కేంద్రమంత్రి శ్రీనివాస్ వర్మ



**పోడూరు, (నమస్తే భారత్), జనవరి- 14 :** భూపతిరాజు లక్ష్మీ నరసరాజు అందరికీ చిరస్మరణీయుడని కేంద్రమంత్రి భూపతి రాజు శ్రీనివాసవర్మ అన్నారు. పోడూరు మండలం జిన్నూరులో మాజీ ఎమ్మెల్యే భూపతి రాజు లక్ష్మినరసరాజు జీవిత చరిత్ర పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెన్నూరులో స్వాతంత్ర సమరయోధులు అనేకమంది ఉన్నారని, స్వాతంత్ర సమరయోధునిగా గ్రామ అభివృద్ధిలో భూపతి రాజు లక్ష్మీనరసిరాజు సేవలు ఎనలేనివి అన్నారు. లక్ష్మీ నరసరాజు ఎమ్మెల్యేగా, గ్రామంలో 10 సంవత్సరాల పాటు ఏకగ్రీవంగా సర్పంచి పదవిని చేపట్టి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారన్నారు. జిన్నూరు వంతెన నిర్మాణం లైబ్రరీ ఏర్పాటు కృషి చేశారు అన్నారు. ఆయన చరిత్రను యువత తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అందుకే ఆయన చరిత్రను పుస్తక రూపంలో రచించి భవిష్యత్ తరాలకు అందించే కృషిచేసిన వారందరినీ అభినందించారు. ఈ కార్యక్రమం రైస్ మిల్లర్ విశ్వనాథరాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిటిడిసి బాబు, ఎంపీటీసీ మాజీ సభ్యుడు భూపతిరాజు సత్యనారాయణ రాజు, పాలకొల్లు ఏఎంసి వైస్ చైర్మన్ దాసరి రత్నరాజు, స్వరూప వర్మ, తాళబత్తుల గంగరాజు, తాళబత్తుల గాంధీ, సుబ్బరాజు, వైసిపి గ్రామ అధ్యక్షుడు సూర్పరాజు (చిన్న సూరి ) గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా భోగి సంబరాలు






**నమస్తే భారత్ :-తొర్రూరు:** మండల వ్యాప్తంగా భోగి పండగను ఘనంగా జరుపుకున్నారు. పిల్లలు, పెద్దలు ఉదయాన్నే వీధుల్లో భోగి మంటలు వేశారు. మహిళలు, యువతులు, చిన్నారులు అందమైన రంగవల్లులను తీర్చిదిద్దారు. ఆడపడుచులు. కోడికూయక ముందే నిద్రలేచి. దారులన్నీ సప్తవర్ణ శోభితమైన రంగవల్లులతో నింపేసారు.
ప్రతి లోగిలి చూడముచ్చటైన గొబ్బెమ్మలతో కళకళలాడుతూ కనిపించింది. మరోవైపు ఉదయాన్నే భక్తులు ఆలయాలకు తరలివెళ్లి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. చిన్నారులపై భోగి పండ్లు పోసి ఆశీర్వదించారు. సంక్రాంతి కోసం నగరవాసులు స్వగ్రామాలకు రావడంతో సందడి నెలకొంది. హరిదాసులతో పాటు అలంకరించిన బసవన్నలు ఇంటింటికీ వెళ్లాయి. ఆయా గ్రామాల్లో ముగ్గుల పోటీలు, ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.

# వసుధ ఫౌండేషన్ ఆర్థిక సాయం

### వేడంగిలో పాత్రికేయునికి వైద్య ఖర్చులకు సాయం



**పోడూరు, (నమస్తే భారత్), జనవరి- 14 :** పోడూరు మండలం వేడంగికి చెందిన సీనియర్ పాత్రికేయుడు కొట్టి రామం ఇటీవల ప్రమాదంలో తలకు గాయమై వైద్య చికిత్స పొందుతున్నారు. ఈ క్రమంలో వైద్య ఖర్చులకు వసుధ ఫౌండేషన్ రూ. 10వేల ఆర్థిక సాయం అందజేశారు. వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకట్రామరాజు పంపించిన ఈ ఆర్థిక సాయం చెక్కును వసుధ ఫౌండేషన్ కన్వీనర్ పెనుమత్స బుద్ధరాజు గురువారం పాలకొల్లులో తన నివాసం వద్ద పాత్రికేయుని కుమారుడైన నవీన్ కు అందజేశారు. ఆర్థిక సాయం అందుకున్న లబ్ధిదారుడు, వారి కుటుంబ సభ్యులు వసుధ పౌండేషన్ ఎంతో మంది పేద కుటుంబాల వారికి వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం అందచెయ్యటం పేద విద్యార్థులకు విద్య కొనసాగించటానికి ఆర్థిక సాయం అందించటం వంటి సేవా కార్యక్రమాలను వారు ప్రశంసించారు. ఈ సందర్భంగా వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకట్రామరాజుకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

## సంక్రాంతి, కనుమ సందర్భంగా

# మండల ప్రజలకు శుభాకాంక్షలు

### - మండల తాహసిల్దార్ ఎం స్వప్న




**జనవరి 14,నమస్తే భారత్: మిడ్జిల్ మండలం** సంక్రాంతి, కనుమ పండుగలను పురస్కరించుకుని మండల ప్రజలందరికీ తాహసిల్దార్ ఎం.స్వప్న బుధవారం ఒక ప్రకటనలో హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. తెలుగువారి అతిపెద్ద పండుగ అయిన సంక్రాంతి ప్రతి ఇంటిలో సిరిసంపదలు, ఆయురారోగ్యాలు నింపాలని ఆమే ఆకాంక్షించారు. ప్రకృతిని ప్రేమించే, రైతన్నను గౌరవించే గొప్ప పండుగగా సంక్రాంతి నిలుస్తుందని పేర్కొన్నారు. పంట చేతికి వచ్చిన ఆనందంతో రైతులు జరుపుకునే ఈ పండుగ గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు మరింత పునరుత్తేజాన్ని అందించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. కొత్త ఆశలు, కొత్త వెలుగులతో ప్రజలు తమ జీవితాలను ప్రారంభించుకోవాలని, కొత్త సంవత్సరంలో మండలం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని తాహసిల్దార్ ఆకాంక్షించారు. మండల ప్రజలందరూ సుఖసంతోషాలతో, సమృద్ధిగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు మండల తాసిల్దార్ ఎం.స్వప్న తెలిపారు.

## మకర సంక్రాంతి ప్రతి ఇంటా సకల సుఖ సంతోషాలు కలగాలి


# ప్రతి ఇల్లు రంగుల హరివిల్లై విరాజిల్లాలి



### మాజీ మంత్రి, డీఎస్ రెడ్యా నాయక్

నమస్తే భారత్:-మరిపెడ:మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపల్ కేంద్రంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఉప్పల నాగేశ్వర రావు ఆధ్వర్యంలో జరిగిన ముగ్గుల పోటీలు మహిళా లోకానికి సందడి కలిగించాయి. ఆకర్షణీయమైన హరివిల్లు తో సుందరమైన ముగ్గులు వేసి ఆహుతులను అలరించారు. ఈ వేడుకలకు మాజీ మంత్రి డీఎస్ రెడ్యా నాయక్, మాజీ జిల్లా గ్రంథలయం చైర్మన్ గుడిపూడి నవీన్ రావు లు పార్టీ శ్రేణులతో కలిసి హాజరై వేడుకలను తిలకించారు. అనంతరం విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం రెడ్యా నాయక్ మాట్లాడుతూ ఉత్తరాయణ పుణ్యకాలం ప్రారంభం అయ్యే మకర సంక్రమణం లో సూర్యభగవానుడిలా ప్రతి ఇల్లు సహస్ర కిరణాల వలే ప్రగతి పదం లో నడవాలని ఆశిస్తున్నట్లు తెలిపారు. జిల్లా స్టాండింగ్ కమిటీ మాజీ చైర్మన్ తేజావతు శారద రవీంద్ర నాయక్,సర్పంచ్ ల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు తాళ్లపల్లి శ్రీనివాస్, ఉగ్గంపల్లి సర్పంచ్ ఆయుబ్ పాషా, వెంకన్న,మాచర్ల భద్రయ్య,పరశురాములు, రేఖ వెంకటేశ్వర్లు, సయ్యద్ లతీఫ్, మాక్బుద్, పద్మశాలి సంఘం రాష్ట్ర నాయకులు దిగజార్ల శ్రీనివాస్, గోల్కొండ వెంకన్న, బాలాజీ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### తుగ్గలి మండల ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన తుగ్గలి ఎస్సై నరేష్



**తుగ్గలి జనవరి 14 ( నమస్తే భారత్):-** సంక్రాంతి పండుగ ప్రతి ఒక్కరు కుటుంబ సభ్యులతో ఆనందంగా సంప్రదాయంగా జరుపుకోవాలని తుగ్గలి ఎస్సై నరేష్ అన్నారు.ప్రతిఇంట ఆనందం వెల్లివిరియాలి,భోగ భాగ్యాల భోగి,సుఖ సంతోషాల సంక్రాంతి,కమ్మని వంటల కనుమ,కలబోసి అందరి ఇంట ఆనందంవెల్లివిరియాలని,మన సంస్కృతిసంప్రదాయాలకు, సొంత గ్రామాల మీద మమకారానికి, రైతులకు ఇచ్చే గౌరవానికి ప్రతీక మకర సంక్రాంతి‘ అని, పండుగ సంబరాల తో శుభాలకు, సుఖసంతోషాలకు నెలవు కావాలని, రైతుల ఇంట ఆనందాలు వెల్లివిరియాలని, భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను సంతోషంగా జరుపుకోవాలని కోరుతూ అందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

గురువారం
జనవరి 15, 2026
నమస్తే భారత్ తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY



## నర్సంపేట పట్టణ సమగ్ర అభివృద్ధే లక్ష్యం

### ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



**నర్సంపేట జనవరి14 (నమస్తే భారత్ ) :** నర్సంపేట పట్టణ సమగ్ర అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. పట్టణంలోని 1నుండి 9 వార్డులలో ఇటీవల రూ.4 కోట్ల 50 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఎంపీ పోరిక బలరాం నాయక్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇటీవల పట్టణాభివృద్ధికి ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం రూ.80 కోట్లు మంజూరు చేసిందని,ఈ నిధులతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. నర్సంపేట పట్టణంలో ప్రతీ కాలనీలో సీసీ రోడ్లు,డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం చేస్తామని అన్నారు. వచ్చే వర్షాకాలం కంటే ముందుగానే ఈ పనులన్నీ కూడా పూర్తి అవుతాయని అన్నారు. సీసీ రోడ్లు,డ్రైనేజీలే కాకుండా పార్క్ లు,జంక్షన్స్ అభివృద్ధి పనులు కూడా చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకురాలు కార్యకర్తలు వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరికీ సంక్రాతి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు అనంతరిగి రవి



**నమస్తే భారత్:-మరిపెడ** జనవరి పర్వదినాల సందర్భంగా సంక్రాతి పండుగను జరుపుకుంటున్న ప్రజలందరికీ మహబూబాబాద్ జిల్లా.మరిపెడ.మున్సిపాలిటీ.ప్రజలందరికీ అనంతగిరి రవి శుభాకాంక్షలు తెలిపారు. దేదీప్యంతో ప్రజల జీవితాల్లో నూతన ఆశలు, ఆనందం, శ్రేయస్సు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ప్రజల ఆశావహ ఆలోచనలు సాకారం కావాలని, వారి సంక్షేమానికి ఎల్లప్పుడూ తనవంతు అండగా ఉంటానని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రజల జీవితం భోగభాగ్యాలతో తులతూగాలని కోరుకుంటూ, మరోసారి ప్రజలందరికీ సంక్రాతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## దుబ్బ తండాలో ఉత్సాహంగా ముగ్గుల పోటీలు.




నమస్తే భారత్,డోర్నకల్.తెలంగాణరాష్ట్రం , సంస్కృతి, సంప్రదాయాలకు మహిళలకు ముగ్గుల పోటీలు ప్రతిబింబంమనీ అన్నారు. డోర్నకల్ మండలం దుబ్బ తండ గ్రామంలో శ్రీఆంజనేయ స్వామి, సక్రాం స్వామి దేవాలయం ఆవరణలో బుధవారం సర్పంచ్ ఇస్లావత్ అనిల్ నాయక్ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీల నిర్వహించారు.గెలుపొందిన మహిళలకు సర్పంచ్ ఇస్లావత్ అనిల్, ఉప సర్పంచ్ బాదావత్ రామి, మూడవ వార్డ్ నెంబర్ అజ్మీర లక్ష్మి, గ్రామ పెద్దలు చేతుల మీదుగా బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డ్ నెంబర్ సభ్యులు, గ్రామ పెద్దలు, యూత్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## వినియోగదారులకు "సంక్రాంతి" శుభాకాంక్షలు -టీజీఎన్పీడీసీఎల్ ఖానాపురం ఏఈ మంగమ్మ

ఖానాపురం ( నమస్తే భారత్ ) : విద్యుత్ వినియోగదారులకు, రైతులకు టీజీఎన్పీడీసీఎల్ ఖానాపురం ఏఈ మంగమ్మ "సంక్రాంతి" పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా అమె మాట్లాడుతూ సంక్రాంతి అనగానే మన మదిలో మెదిలేది ...భోగి మంటలు, గంగిరెద్దులు,రంగవల్లులు, హరిదాసు కీర్తనలు, సంప్రదాయ పందాలు ,కొత్త దుస్తులు, పిండి వంటలు అని అన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలలో పల్లెలు పండుగ శోభతో కళకళలాడుతున్నాయన్నారు. ఈసందర్భంగా విద్యుత్ వినియోగదారులకు,ప్రజలకు, అధికారులకు,రైతులకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.



# అందరికీ నమస్కారం







ఈరోజు జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ సార్ ఐపీఎస్ గారి ఆదేశాల మేరకుూతీతీఅజవూశ్రీఅజవ అనే ప్రోగ్రాంలో భాగంగా డిఫెన్సివ్ డ్రైవింగ్ అనే విషయంపై ఈరోజు కోరుట్ల బస్టాండ్ వద్ద రోడ్డుపై వెళ్తున్న ప్రయాణికులు అందరికీ ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. దానిలో భాగంగా హెల్మెట్స్ లేకుండా బైక్ పై ప్రయాణం చేసే వారికి, హెల్మెట్ ధరించి రోడ్డుపైన వెళ్తున్న వాడితో రోజాపూలు ఇచ్చివారు కూడా వారిలాగాహెల్మెట్ ధరించాలి అనేసి చెప్పిస్తూ మరియు హెల్మెట్ స్వచ్ఛందంగా ధరించిన వారందరికీ , సీటు బెల్టు పెట్టుకొని కారులో ప్రయాణిస్తున్న వారందరికీ, స్థానిక ఎస్ఐ ఎం. చిరంజీవి గారు మరియు వారి సిబ్బంది రోజా పూలు ఇచ్చి వారిని అభినందించారు ,మరియు డిఫెన్స్ ఇవ్వు డ్రైవింగ్ లో భాగంగా ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి మోటార్ సైకిల్ మీద ప్రయాణించాలని మరియు కారులో వెళ్ళేటప్పుడు తప్పక సీట్ బెల్ట్ ధరించాలని మరియు వాహనాలను ఓవర్ స్పీడ్ తో కాకుండా నార్మల్ స్పీడ్ తో వెళ్లాలని మరియు తాగి వాహనాలను నడపొద్దని తెలియజేస్తూ ప్రతి ఒక్కరు కూడా వారి యొక్క ప్రయాణాన్ని ప్రారంభించే ముందు వాళ్ళ కుటుంబ సభ్యులు మరియు భార్యా పిల్లలను గుర్తు చేసుకొని వారి యొక్క ప్రయాణాన్ని కొనసాగించాలని కోరనైనది.

## వాలీబాల్ టోర్నమెంట్ విజేతలకు బహుమతుల ప్రదానోత్సవం



**ఖానాపురం జనవరి 14 ( నమస్తే భారత్ ) :** ఖానాపురం మండలం ధర్మరావుపేట గ్రామంలో గ్రామ తొలి సర్పంచ్ క్రీ శే ఎర్రబెల్లి కమలాకర్ రావు , బాల్ తండా గ్రామ వ్యవస్థాపకులు బాలునాయక్ , ధర్మరావుపేట జీపీ మొదటి అటెండర్ మాద్రాజు ఉప్పలయ్యల జ్ఞాపకార్థం నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్ లో గెలుపొందిన విజేతలకు గ్రామ సర్పంచ్ మాద్రాజు వెంకన్న బహుమతులు ప్రధానం చేశారు. అలాగే మహిళలకు నిర్వహించిన ముగ్గుల పోటీలో పాల్గొన్న వారికి సర్పంచ్ నగదు పారితోషికం అందజేశారు. ఈ కార్యక్రమ నగదు దాత సర్పంచ్ మాద్రాజు వెంకన్న మాట్లాడుతూ పండుగ వేళ గ్రామస్థులందరం ఒక చోట చేరి ఉల్లాసంగా క్రీడలు నిర్వహించుకోవడం ,గ్రామ పెద్దలను స్మరించుకోవడం సంతోషకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మరావుపేట ఉప సర్పంచ్ కొనుకటి రాజు ,బాల్ తండ సర్పంచ్ బానోత్ సునీత బాల కృష్ణ , బాల్ తండ ఉపసర్పంచ్ , వార్డు మెంబర్లు వెంకటేశ్వరరావు ,మోహన్ రెడ్డి , భగత్ యువజన సంఘం అధ్యక్షుడు తక్కలపల్లి కరుణాకర్ ,బహుమతుల దాతలు ఎర్రబెల్లి సంపత్ రావు, కత్తల వెంకటేశ్వరరావు , లొంక అశోక్ ,బండి సాంబరాజు ,పోతురాజు కరుణాకర్ ,లెంకలపల్లి రవి మహిళా సంఘం సిఏలు అడ్డూరి రేణుక , కోదాటి సమత ,అంగన్ వాడి టీచర్లుగ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి ధనుర్మాస ఉత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే మురళి నాయక్



**నమస్తే భారత్:-మరిపెడ** శ్రీ భూ నీలా సమేత వేంకటేశ్వర స్వామి దేవస్థానం లో నిర్వహించిన ధనుర్మాస ఉత్సవాలలో నేడు శ్రీగోదా రంగనాథ స్వాముల కళ్యాణోత్సవం వైభవంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మహబాద్ శాసన సభ్యులు డా" భూక్యా మురళీనాయక్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, మాజీ సింగిల్ విండో చైర్మన్ బండారు వెంకన్న, గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్,మాజీ సర్పంచ్.బట్టు.శ్రీనివాస్,సతీష్,దేవస్థాన ధర్మకర్తలు వోలం రాజేశ్వర్ రావు,కృష్ణమూర్తి,చిదురాల వసంతరావు,తేరాల సమ్మయ్య కళ్యాణం లో దేవస్థాన అధ్యక్షులు వోలంమురళీ కోశాధికారి కోయగూరి యాకూబ్ రెడ్డి,సెక్రటరీ బచ్చు పరమేశ్వర్ ,బాణాల నాగరాజు శ్రీరాం సంతోష్ పోకల శ్రీనివాస్,కళ్లెం శ్రీనివాస్ రెడ్డి, సామ సుధాకర్ రెడ్డి,తరాల వీరేష్ యాదవ్, కత్తెరసాల శ్రీనివాస్, కాటం రామ్ రెడ్డి పాల్గొన్నారు.

## ప్రకృతికి కృతజ్ఞత తెలిపే పండుగ "సంక్రాంతి"

### జిల్లా వెటర్నరీ వైద్యాధికారుల సంఘం అధ్యక్షులు డాక్టర్ శ్రీలక్ష్మీ




ఖానాపురం (నమస్తే భారత్ ) : రైతుల కష్టానికి గుర్తింపు, ప్రకృతికి కృతజ్ఞత తెలిపే పండుగ "సంక్రాంతి" పండుగ అని వరంగల్ జిల్లా వెటర్నరీ వైద్యాధికారుల సంఘం అధ్యక్షులు , ఖానాపురం వెటర్నరీ వైద్యాధికారి డాక్టర్ ఎస్ .శ్రీలక్ష్మీ అన్నారు. ఈసందర్భంగా డాక్టర్ శ్రీలక్ష్మీ మాట్లాడుతూ మకర సంక్రాంతి భారతదేశంలోని ప్రధాన పంట పండుగల్లో ఒకటి. సూర్యుడు మకర రాశిలో ప్రవేశించే ఈ రోజును సంక్రాంతిగా జరుపుకుంటారు. ఇది రైతుల కష్టానికి గుర్తింపు, ప్రకృతికి కృతజ్ఞత తెలిపే పండుగ అని అన్నారు. ఈ పండుగను ప్రధానంగా మూడు రోజులు జరుపుకుంటారు. భోగి, సంక్రాంతి, కనుమ. ఈ మూడు రోజులు కుటుంబ సభ్యులు, బంధువులతో కలిసి ఆనందంగా పండుగను చేసుకుంటారు. ఈసందర్భంగా పాడిరైతులకు ,వ్యవసాయ రైతాంగానికి, ప్రజలకు, అధికారులకు ,సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## మేచరాజుపల్లి గ్రామ ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దగాని రమేష్ గౌడ్

నమస్తే భారత్:-నెల్లికుదురు: మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం మేచరాజుపల్లి గ్రామపంచాయతీ ప్రజలందరికీ పెద్దగాని రమేష్ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. 'మన.సంస్కృతి సంప్రదాయాలకు, సొంత.గ్రామాల మీద మమకారానికి, రైతులకు.ఇచ్చే గౌరవానికి ప్రతీక సంక్రాంతి' అని పేర్కొన్నారు. పండుగ.సంబరాలతో ప్రజలకు , రైతుల ఇంట ఆనందాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. రైతు.బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందన్న మాటకు కట్టుబడి దేశ చరిత్రలో ఏ.రాష్ట్రంలోనూ చేయని విధంగా కాంగ్రెస్ పార్టీ హయాంలో ముఖ్యమంత్రి రేవంత్.రెడ్డి అన్నదాతల సంక్షేమానికి చర్యలు తీసుకున్నారని ఖాదర్ బాబా గుర్తు.చేశారు. ప్రతి కుటుంబం సంక్రాంతి, కనుమ పండుగలను సంతోషంగాజరుపుకోవాలని పేర్కొన్నారు.



## ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు అందజేసిన మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్



నమస్తే భారత్: టేకులపల్లి,:ఉమ్మడి గ్రామపంచాయతీలో శ్రీ శ్రీ కోదండ రామాలయంలో ముగ్గుల ఫోటోలు నిర్వహించారు. మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులను ప్రధానం చేసిన ఉమ్మడి గ్రామపంచాయతీ టేకులపల్లి సర్పంచ్ బొడ బాలు నాయక్. గోల్య తండా సర్పంచ్ లకావత్ నాకా నాయక్, దాస్ తండా సర్పంచ్ భూక్యా చందర్ సింగ్, గ్రావిటీ స్కూల్ కరస్పాండెంట్ బోడ పుణ్యా నాయక్ లు మొదటి బహుమతిని అంబాల మధుశ్రీ, రెండవ బహుమతి భారోత్ సుమలత, మూడవ బహుమతి ఎర్ర నాగుల రాజేశ్వరికి మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయకుతో కలిసి అందించారు. అనంతరం ముగ్గుల పోటీలో పాల్గొన్న. ఆడబిడ్డలందరికీ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో టేకులపల్లి మూడు ఉమ్మడి గ్రామపంచాయతీల సర్పంచులు ఉప సర్పంచులు వార్డ్ మెంబర్లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పథంలో జిన్నూరు సొసైటీ: అధ్యక్షుడు దేవళ్ల ప్రసాద్



**పోడూరు, (నమస్తే భారత్), జనవరి- 14 :** అభివృద్ధి పథంలో జిన్నూరు సొసైటీ ఉందని, జిన్నూరు సొసైటీ అంటేనే అభివృద్ధి అని, జిన్నూరు సొసైటీని అభివృద్ధి పథంలో నడపడమే ముఖ్యం అని జిన్నూరు సొసైటీ అధ్యక్షుడు దేవళ్ల ప్రసాద్ అన్నారు. పోడూరు మండలం జిన్నూరు సొసైటీలో 500 మంది మహిళలకు రూ.5 వేలు చొప్పున రుణాలు ఆయన, డైరెక్టర్లు చొప్పల రాజమణి, దొమ్మేటి రాంప్రసాద్, కార్యదర్శి పిచ్చెట్టి రామకృష్ణతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా దేవళ్ల ప్రసాద్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సమయంలో ప్రతి ఏటా మహిళలకు రుణాలు అందజేయడం ఆనవాయితీగా వస్తుందన్నారు. 11 ఏళ్లుగా మహిళలకు అయిదు వేల రూపాయలు చొప్పున రుణాలు అందజేయడం సంతోషాన్ని ఆత్మసంతృప్తిని కలిగిస్తుంది అన్నారు.

## జర్నలిస్ట్ ల అరెస్ట్ అప్రజాస్వామికం తక్షణమే విడుదల చేయాలి

### జిల్లా గ్రంథలయం మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు డిమాండ్



**నమస్తే భారత్:-మరిపెడ:**తెలంగాణలో ప్రశ్నించే గొంతుకల పై అక్రమ అరెస్టులను ఖండిస్తున్నట్లు జిల్లా గ్రంథలయం మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు తెలిపారు . ఎన్టీవీ కార్యాలయం పై ఆకస్మిక దాడి చేసి ప్రజా గొంతుకల పై పోలీసుల దాడి హేయమైన చర్యగా పేరొన్నారు. ఇన్ పుట్ ఎడిటర్ దొంతు రమేష్, పూర్ణచారి తదితరులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## జొన్నగిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన జొన్నగిరి ఎస్సై మల్లికార్జున

తుగ్గలి జనవరి 14 ( నమస్తే భారత్)సంక్రాంతి పండుగ ప్రతి ఒక్కరు కుటుంబ సభ్యులతో ఆనందంగా సంప్రదాయంగా జరుపుకోవాలని జొన్నగిరి ఎస్సై మల్లికార్జున అన్నారు.ప్రతిఇంట ఆనందం వెల్లివిరియాలి,భోగ భాగ్యాల భోగి,సుఖ సంతోషాల సంక్రాంతి,కమ్మని వంటల కనుమ,కలబోసి అందరి ఇంట ఆనందంవెల్లివిరియాలని,మన సంస్కృతిసంప్రదాయాలకు, సొంత గ్రామాల మీద మమకారానికి, రైతులకు ఇచ్చే గౌరవానికి ప్రతీక మకర సంక్రాంతి' అని, పండుగ సంబరాల తో శుభాలకు, సుఖసంతోషాలకు నెలవు కావాలని, రైతుల ఇంట ఆనందాలు వెల్లివిరియాలని, భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను సంతోషంగా జరుపుకోవాలని కోరుతూ అందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.



# భోగి, సంక్రాతి, కనుమ పండుగ శుభాకాంక్షలు.

## - మానుకోట ఉప సర్పంచ్ పోరం ఉప అధ్యక్షులు కొత్త ఉపేందర్...

నమస్తే భారత్, డోర్నకల్ప్రకృతితో ముడిపడి ఉన్న పండుగల అన్నిటిలో తెలుగువారికి ముఖ్యమైన సంక్రాంతి పండుగ సందర్భంగా అందరికీ భోగి, సంక్రాతి, కనుమ శుభాకాంక్షలు అని మానుకోట ఉప సర్పంచ్ పోరం ఉప అధ్యక్షులు కొత్త ఉపేందర్ తెలియజేశారు. భోగితో భోగభాగ్యాలు, సంక్రాంతితో ఆనందాలు, కనుమతో కొత్త సంతోషాలు ప్రతి ఇంటా నిండాలని వారు కోరారు. ముంగిళ్లలో అందమైన రంగవల్లులు, లోగిళ్లలో ఆనందపు వెలుగులు, జంగమ దేవరుల జేగంటలు, హరిదాసుల కీర్తనలు, భోగ భాగ్యాలు, సిరి సంపదలూ



వెరసి అందరి జీవితాల్లో ఈ పండుగ తెచ్చే నూతన వైభవం వెల్లి విరియాలని ఆశిస్తూ, అందరికీ భోగి, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

# నేడు నిర్మల్ జిల్లాలో రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు పర్యటన

## ఈ నెల 16 న సీఎం పర్యటన ఏర్పాట్ల పరిశీలన, సమీక్ష నిర్వహించనున్న మంత్రి





రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్-చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు నేడు నిర్మల్ జిల్లాలో పర్యటించనున్నారు. ఈ నెల 16వ తేదీన ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి జిల్లాకు రానున్న నేపథ్యంలో, ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను మంత్రి స్వయంగా పర్యవేక్షించనున్నారు.

మంత్రి పర్యటన పూర్తి వివరాలు:ఉదయం 10:45 గంటలకు: నిర్మల్ లోని ఎన్టీఆర్ స్టేడియాన్ని సందర్శిస్తారు. జనవరి 16న ముఖ్యమంత్రి.. బహిరంగ సభ ఏర్పాట్లను అధికారులతో కలిసి సమీక్షిస్తారు.మధ్యాహ్నం 12:30 గంటలకు: పొన్కల్ గ్రామంలోని సదర్మాట్ బ్యారేజీని మంత్రి సందర్శిస్తారు. బ్యారేజీ ప్రారంభోత్సవ ఏర్పాట్లను పర్యవేక్షిస్తారు.మధ్యాహ్నం 02:00 నుండి 04:00 వరకు: ఏర్పాట్లపై సమీక్ష నిర్వహిస్తారు

# సంక్రాంతి, కనుమ సందర్భంగా జిల్లా ప్రజలకు కలెక్టర్ జితేష్ వి. పాటిల్ జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు

నమస్తే భారత్: భద్రాద్రి కొత్తగూడెం: సంక్రాంతి, కనుమ పండుగలను పురస్కరించుకుని జిల్లా ప్రజలందరికీ జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ బుధవారం ఒక ప్రకటనలో హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. తెలుగువారి అతిపెద్ద పండుగ అయిన సంక్రాంతి ప్రతి ఇంటిలో సిరిసంపదలు, ఆయురారోగ్యాలు నింపాలని ఆయన ఆకాంక్షించారు. ప్రకృతిని ప్రేమించే, రైతన్నను గౌరవించే గొప్ప పండుగగా సంక్రాంతి నిలుస్తుందని పేర్కొన్నారు. పంట చేతికి వచ్చిన ఆనందంతో రైతులు జరుపుకునే ఈ పండుగ గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు మరింత పునరుత్తేజాన్ని అందించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. కొత్త ఆశలు, కొత్త వెలుగులతో ప్రజలు తమ జీవితాలను ప్రారంభించుకోవాలని, కొత్త సంవత్సరంలో జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని కలెక్టర్ ఆకాంక్షించారు.



జిల్లా ప్రజలందరూ సుఖసంతోషాలతో, సమృద్ధిగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు.

# రాష్ట్ర ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపినవైఎస్ఆర్సిపి రైతు విభాగపు రాష్ట్ర కార్యదర్శి ఎం, శ్రీనివాస్ రెడ్డి

తుగ్గలి జనవరి 14 ( నమస్తే భారత్):-తుగ్గలి లోని వైయస్సార్సీపి రైతు విభాగపు రాష్ట్ర కార్యదర్శి ఎం శ్రీనివాస్ రెడ్డి నివాసంలో పత్రిక మిత్రుల తోమాట్లాడుతూ,ప్రతిఇంట ఆనందం వెల్లివిరియాలి,భోగ భాగ్యాల భోగి, సుఖ సంతోషాల సంక్రాంతి,

కమ్మని వంటల కనుమ, కలబోసి అందరి ఇంట ఆనందం వెల్లివిరియాలని, మన సంస్కృతి సంప్రదాయాలకు, సొంత గ్రామాల మీద మమకారానికి, రైతులకు ఇచ్చే గౌరవానికి ప్రతీక మకర సంక్రాంతి‘ అని, పండుగ సంబరాల తో శుభాలకు, సుఖసంతోషాలకు నెలవు కావాలని, రైతుల ఇంట ఆనందాలు వెల్లివిరియాలని, భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను సంతోషంగా జరుపుకోవాలని కోరుతూ అందరికీ వైఎస్ఆర్సిపి రైతు విభాగపు రాష్ట్ర కార్యదర్శి ఎం, శ్రీనివాస్ రెడ్డి సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.



# జర్నలిస్టుల అరెస్టు.. ను ఖండించిన ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు బాలాజీ నాయక్-ప్రధాన కార్యదర్శి భీముడు నాయక్



నమస్తే భారత్: -హైదరాబాద్, ఎన్టీవీ ఇన్ పుట్ ఎడిటర్ దొంతు రమేష్ తోపాటు, ఇతర జర్నలిస్ట్ ల అక్రమ అరెస్ట్ లను తీవ్రంగా ఖండిస్తున్నట్లు ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు బాలాజీ నాయక్ బాదావత్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేజావత్ భీముడు నాయక్ లు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.జర్నలిస్ట్ లను, తీవ్రవాదుల, దేశద్రోహుల ల్లాగా రాత్రికి.. రాత్రి ఇండ్ల మీద పడి అరెస్ట్ చేయడం, ప్రయాణంలో ఉన్నవారిని కనీసం ఎక్కడున్నారో కూడా తెలియకుండా పట్టుకోవడం, పండుగ వేళ అని కూడా చూడకుండా ఆ.కుటుంబాలలో తీవ్ర మనస్థాపానికి గురి చేశారన్నారు.తప్పు జరిగిందని భావిస్తే చట్ట పరంగా చర్యలు చేపట్టాలి.. ముందస్తు నోటీసులు అందజేసి..కోర్ట్ లో హాజరు పరచాలని, ఈ రకంగా అక్రమ అరెస్టులు చేయడం తగదని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# గంజాయి నియంత్రణపై పోలీస్ అధికారు ప్రత్యేకమైన దృష్టి

మహబూబాబాద్: మహబూబాబాద్ నూతనంగా జిల్లాగా ఏర్పడిన తర్వాత అతి తక్కువ కాలంలోనే మహబూబాబాద్ అడ్డాగా గంజా వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగిస్తూ గంజా విక్రయాలకు ప్రభుత్వ హాస్టల్లో మైనర్ విద్యార్థులను, ఆటో డ్రైవర్లను, ముఖ్యంగా యువతకు విక్రయాలు జరుపుతూ జిల్లా నలుమూలల కు చేరవేసేందుకు స్మశాన వాటిక, నర్సంపేట బైపాస్ రోడ్డులోని గుడి ప్రాంగణం, అనంతారం హాస్టల్ పై భాగాన , ప్రభుత్వ హాస్టల్లో, రైల్వే స్టేషన్ ప్రాంగణంలోని నూతన కాలనీల వైపు, గుండ్లకుంట పై భాగాన, బస్టాండ్ ప్రాంగణం, సిసి కెమెరాలు లేని ప్రాంతాలలో, ప్రజలు రాకపోకలు జరపని ప్రాంతాలను ఎంచుకొని, యువతకు గంజా చేరవేయడంతో యువత కొనుగోలు జరుపుటకు డబ్బుల కొరకు కొనుగోలు చేసి సిగరెట్స్ ద్వారా స్వీకరిస్తు అనారోగ్యానికి గురవుతూ తల్లిదండ్రులను ఇబ్బందులకు గురి చేయడం జరుగుతుంది. వారి పిల్లల ప్రవర్తనలో వచ్చే మార్పుల ను, యువత తల్లిదండ్రులు వారి బాధను ఎవరితోనూ చెప్పుకోలేక నరకయాతన అనుభ వించడం జరుగుతుంది.

# ఆ రోడ్లకు మహర్దశ



ఏలూరు,: ఆంధ్రప్రదేశ్లో ఆకివీడు-దిగమర్రు జాతీయ రహదారి నిర్మాణ అంచనా వ్యయం రూ.2500 కోట్లకు చేరింది. కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ చొరవతో అంచనాలు పెరిగాయి. రహదారిని నాలుగు లేన్లుగా విస్తరించనున్నారు. పాలకొల్లు వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జి ఎత్తును పెంచారు. కొత్త అంచనాలతో డీపీఆర్ సిద్ధమవుతోంది. కేంద్రం ఆమోదం తెలిపితే వెంటనే టెండర్లు పిలుస్తారు. మార్చిలోపు ఆమోదం రాకుంటే ప్రతిపాదన మొదటికి వస్తుంది.ఆంధ్రప్రదేశ్లో మరో ముఖ్యమైన నేషనల్ హైవే నిర్మాణానికి అంచనాలు పెరిగాయి. ఆకివీడు-దిగమర్రు మధ్య జాతీయ రహదారిని నిర్మించడానికి గతం లో రూ.2400 కోట్లు అనుకున్నారు.. ఇప్పుడు ఆ మొత్తాన్ని పెంచారు. ఈ మేరకు కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ చొరవతో పెరిగిన అంచనాల కు కేంద్రం సూత్రప్రాయంగా ఆమోదం తెలిపింది. హైవే నిర్మాణంలో కొన్ని మార్పులు చేశారు.. దానిని నాలుగు లేన్లుగా విస్తరించాలని నిర్ణయించారు. ఈ క్రమంలోనే అంచనాలు పెరిగాయంటు న్నారు.ఆకివీడు-దిగమర్రు జాతీయ రహదారి ప్రాజెక్టుకు గతంలో రూ.2400 కోట్లతో అంచనాలు వేయగా.. తాజాగా మరో రూ.100 కోట్లు పెరిగింది. దీంతో కొత్త అంచనాలతో డీపీఆర్ (సమగ్ర ప్రాజెక్ట్ నివేదిక) మళ్లీ సిద్ధం చేస్తున్నారు. ఆకివీడు, కాళ్ల, భీమవరం రూరల్ మండలాల మీదుగా ఈ హైవే కొత్త అలైన్మెంట్కు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ హైవేలో పాలకొల్లు వద్ద ఆర్వోబి (రైల్వే ఓవర్ బ్రిడ్జ్) నిర్మించాల్సి ఉంటుంది.. మొదట ఏడు మీటర్ల ఎత్తులో ఆర్వోబి అనుకున్నారు.. కానీ కొత్త నిబంధనల ప్రకారం 8 మీటర్లు ఉండాలని కేంద్రం చెప్పింది. అందుకే దాన్ని సరిచేసి కొత్తగా డీపీఆర్ పంపారు.అంతేకాదు ఈ హైవేకు సంబంధించి సిమెంట్, స్టీలు, మెటల్, కూలీల ఖర్చులను లెక్కిస్తున్నారు.. ధరలు పెరగడంతో వాటిని బట్టి కొత్త అంచనాలు వేస్తున్నారు. అలాగే కేంద్రం కొత్తగా కొన్ని మార్పులు చెప్పడంతో అంచనా వ్యయం పెరిగింది.

ఈ క్రమంలో వ్యయం రూ.2500 కోట్లకు పెరిగింది. ఈ మేరకు మరో వారంలో కొత్త ఆఖరీను కేంద్రానికి పంపనున్నారు. కేంద్రం ఆమోదం తెలిపితే వెంటనే టెండర్లు పిలుస్తారు.. ఒకవేళ మార్చిలోపు టెండర్లకు ఆమోదం రాకపోతే, ఈ ప్రతిపాదన మొదటికి వస్తుంది అంటున్నారు.వాస్తవానికి ఈ హైవేను రెండు లైన్లుగా నిర్మించాలని భావించారు.. కానీ ఆ తర్వాత నాలుగు లైన్లుగా విస్తరించేందుకు నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు కొత్త ఆఖరీ ఆమోదంపై కేంద్రమంత్రి వర్మ దృష్టి పెడతారని భావిస్తున్నారు. కేంద్ర మార్గదర్శకాలకు అనుగుణంగా నివేదికలో మార్పులు చేసి పంపుతున్నారు.









గురువారం
జనవరి 15, 2026
నమస్తే భారత్ తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY




# నారాయణ... నారాయణ



నెల్లూరు, : ఏపీ రాజకీయాల్లో పిఠాపురం నియోజకవర్గం ఎప్పుడూ హాట్ టాపిక్ గానే ఉంటుంది. ముఖ్యంగా మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మను ఉద్దేశించి మంత్రి నారాయణ చేసినట్లుగా భావిస్తున్న 'జీరో' వ్యాఖ్యలు టీడీపీలో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. పవన్ కల్యాణ్ గెలుపు కోసం తన సీటును త్యాగం చేసిన వర్మకు, జనసైనికులు, కొందరు కూటమి నాయకుల నుంచి ఇప్పటికే అవమానాలు ఎదురవుతున్నాయి. తాజాగా మంత్రి నారాయణ వ్యాఖ్యలతో పిఠాపురం టీడీపీలో అసంతృప్తి తీవ్రస్థాయికి చేరింది. పిఠాపురం టీడీపీలో వర్మ బలమైన నేతగా గుర్తింపు పొందారు. గతంలో స్వతంత్ర అభ్యర్థిగా గెలిచిన రికార్డు ఆయనకుంది. 2024 ఎన్నికల్లో కూటమి ఒప్పందంలో భాగంగా ఈ సీటు జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కు కేటాయించారు. పార్టీ అధిష్ఠానం ఆదేశాలు, ముఖ్యంగా ఎమ్మెల్సీ పదవి హామీతో వర్మ తన సీటును త్యాగం చేశారు. పవన్ కల్యాణ్ విజయంకోసం ఆయన, ఆయన అనుచరులు క్రియాశీలకంగా పని చేశారు. అయితే, ఎన్నికల ఫలితాల తర్వాత పిఠాపురంలో టీడీపీ-జనసేన శ్రేణుల మధ్య సమన్వయం లోపించింది. ముఖ్యంగా వర్మకు, ఆయన అనుచరులకు జనసైనికుల నుంచి సరైన గౌరవం దక్కలేదనే ఆరోపణలు వచ్చాయి. జనసేన నేత, పవన్ సోదరుడు నాగబాబు వంటి నాయకులు సైతం పరోక్షంగా వర్మను ఉద్దేశించి సెటైర్లు వేయడం ఈ వివాదానికి ఆజ్యం పోసింది. అధిష్ఠానం ఆదేశాలకు కట్టుబడి వర్మ మౌనం వహించినప్పటికీ, ఆయన వర్గీయుల్లో అసహనం పెరిగింది., మంత్రి నారాయణ కొందరితో మాట్లాడినట్లుగా చెబుతున్న ఒక ఆడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఆ ఆడియోలో, పిఠాపురంలో కూటమిలో జరుగుతున్న అంతర్గత విభేదాల గురించి ప్రస్తావిస్తూ? "వర్మ చాలా దూకుడు ఉన్న వ్యక్తి. పవన్ కల్యాణ్ గెలిచిన తర్వాత, మన పార్టీ నేత (వర్మ)తో వాళ్లకు (జనసైనికులకు) ఘర్షణ జరుగుతోంది. గత మూడు నాలుగు నెలల నుంచి అతన్ని (వర్మను) జీరో చేశాం" అన్నట్టుగా వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలు వర్మకు తీవ్ర ఆగ్రహం తెప్పించాయి. తాను చంద్రబాబు, లోకేశ్‌ల ఆదేశాల మేరకే మౌనంగా ఉన్నానని, పార్టీ బలోపేతం కోసమే ఎటువంటి విమర్శలకూ సమాధానం చెప్పడం లేదని వర్మ స్పష్టం చేశారు. "ఎవడో కర్మ అంటే నాకేంటి, ఎవడో గడ్డిపరక అంటే నాకేంటి. వర్మ అంటే ఏమిటో పిఠాపురం ప్రజానీకానికి తెలుసు" అంటూ మంత్రి నారాయణపై పరోక్షంగా సెటైర్లు వేశారు. తాను టీడీపీలో పిల్లర్ లాంటి వాడినని కూడా స్పష్టం చేశారు. వివాదం పెద్దదై, కూటమిలో ప్రకంపనలు సృష్టించడం తో మంత్రి నారాయణ వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు. తన మాట లను వక్రీకరించారని, తాను పిఠాపురంలో టీడీపీ, జనసేన మధ్య ఉన్న విభేదాలను 'జీరో' చేశామని మాత్రమే చెప్పానని వివరణ ఇచ్చు కున్నారు. సోషల్ మీడియాలో కట్ అండ్ పేస్ట్ చేసి ప్రచారం చేశారని మండిపడ్డారు. ఈ అంశంపై విశాఖ పర్యటనలో ఉన్న మంత్రి నారా యణను వర్మ కలిసి చర్చించారు. ఈ భేటీ తర్వాత వర్మ మాట్లాడుతూ.. మంత్రి నారాయణపై వస్తున్న వార్తలు అసత్య ప్రచారాలని కొట్టిపారే శారు. పేటీఎం బ్యాచ్ చేసే అసత్య ప్రచారాలను నేను పట్టించుకోనని పేర్కొన్నారు. టీడీపీ, జనసేన సమన్వయంతోనే పనిచేస్తున్నాయని, మంత్రి నారాయణ కాకినాడ జిల్లాలో వారధిగా పనిచేస్తున్నారని వర్మప్రకటించడం గమనార్హం. మొత్తంగా, మంత్రి నారాయణ వ్యాఖ్యలు కూటమిలోని వర్గపోరును ముఖ్యంగా టీడీపీ పరిస్థితిని మరోసారి బట్టబయలు చేశాయి. వర్మ త్యాగాన్ని కొందరు నాయకులు తేలికగా తీసుకుంటున్నారనే భావన టీడీపీ శ్రేణుల్లో బలపడింది. హైకమాండ్ జోక్యంతో ఈ వివాదం తాత్కాలికంగా సద్దుమణిగినప్పటికీ, వర్మ విషయంలో అధిష్ఠానం హామీ ఇచ్చిన ఎమ్మెల్సీ పదవి, ఆయనకు దక్కాల్సిన గౌరవం లభించకపోతే పిఠాపురం టీడీపీలో అసంతృప్తి రాజుకునే ప్రమాదం లేకపోలేదు. ఈ పరిణామాలు కూటమి సమన్వయానికి సవాల్‌గా నిలుస్తున్నాయి.

# 300 ఇళ్లు...350 సర్కార్ కొలువులు




కడప : కడపలోని పెద్ద తండా గ్రామం జిల్లాకే ఆదర్శంగా నిలుస్తోంది. 300 ఇళ్లున్న ఈ మారుమూల తండాలో.. ఒక్కరు ఇద్దరూ కాదు.. ఏకంగా 350 మంది ప్రభుత్వ ఉద్యోగులున్నారు. కనీస సౌకర్యాలు లేని ప్రాంతం నుంచి వచ్చిన ఈ తండా వాసులు విద్య విలువను గుర్తించి కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు ఎదిగారు. పేదరికాన్ని జయించి, బాగా చదువుకుని ప్రభుత్వ కొలువులు సాధించారు. ఇళ్ల కన్నా.. ఎక్కువ సంఖ్యలో ఉద్యోగస్తులు ఉండటం ప్రతి ఒక్కరిని ఆశ్చర్యపరుస్తోంది. కొన్నాళ్ల క్రితం వరకు కూడా ఊరికో ప్రభుత్వ ఉద్యోగి ఉంటే చాలా గొప్పగా భావించేవారు. అయితే ఇప్పుడు చాలా మంది యువత ప్రభుత్వ ఉద్యోగం సంపాదించడమే లక్ష్యంగా పెట్టుకుని ఆదిశగా కష్టపడుతున్నారు. కనుక ప్రతి గ్రామంలో ప్రభుత్వ ఉద్యోగుల సంఖ్య పెరుగుతోంది. అయితే ఇప్పుడు మనం చెప్పుకోబోయే గ్రామం మాత్రం వీటన్నింటికి భిన్నం. ఇక్కడ మొత్తం ఇళ్ల సంఖ్య 300 అయితే ఉద్యోగాలు చేసే వారి సంఖ్య.. 350. వీరిలో ప్రభుత్వ ఉద్యోగులే అధికం. అవును మీరు విన్నది నిజమే. ఇక్కడి చాలా ఇళ్లలో తప్పనిసరిగా ఓ ప్రభుత్వ ఉద్యోగి ఉన్నారు. కొన్ని ఇండ్లలో ఇద్దరు, ముగ్గురు కూడా ఉన్నారు. మరి ఇంత మంది ప్రభుత్వ కొలువులు సాధించారంటే ఇదేదో బాగా అభివృద్ధి చెందిన ప్రాంతం, పట్టణాలకు దగ్గరగా ఉన్న ప్రాంతం అనుకుంటే పొరపాటే. ఇదొక మారుమూల తండా. కనీస సౌకర్యాలకు ఆమడ దూరంలో ఉంది ఈ తండా. ఇక్కడ నుంచి కాలేజీకి వెళ్లాలంటే.. 50 కిలోమీటర్లు ప్రయాణించాలి. ఇంటికి దగ్గర్లోనే బడి ఉన్నా.. చదువుకోమంటే బద్దకించే వారు ఎందరో ఉన్నారు. కానీ ఈ తండా వాసులు మాత్రం అలా కాదు. వారికి చదువు విలువ తెలుసు. అందుకే గ్రామంలోని చాలా మంది బాగా చదువుకుని ప్రభుత్వ కొలువు సాధించి.. ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నారు. మరి ఇంతకు ఈ తండా ఎక్కడ ఉంది అంటే.... కంభంవారిపల్లి మండలంలోని జిల్లేళ్లమంద పంచాయతీ పరిధిలో ఉంది పెద్ద తండా. ఇది చుట్టు పక్కల గ్రామాలకు ఆదర్శరంగా నిలుస్తుంది. సుమారు 40 సంవత్సరాల క్రితం ఇక్కడ కనీస సౌకర్యాలు లేవు. వైద్యం, విద్య తండా వాసులకు అందని ద్రాక్ష. అలాంటి గ్రామం నేడు జిల్లాకే ఆదర్శంగా నిలుస్తోంది.

# క్వాసీమూన్.. భూమికి కొత్త అంతరిక్ష సహచరుడు

## భూమికి రెండో చంద్రుడు!
## గుర్తించిన నాసా.. 2083 వరకు మనతోనే



న్యూఢిల్లీ: భూమికి ఒక కొత్త అంతరిక్ష సహచరుడు దొరికాడు. భూమికి దీనిని రెండో చంద్రుడిగా చెప్తున్నప్పటికీ ఇది నిజమైన చంద్రుడు కాదు. అయినప్పటికీ భూమిలాగే సూర్యుడి చుట్టూ దాదాపు ఒకే కక్ష్యలో పరిభ్రమిస్తున్న అరుదైన గ్రహశకలంగా నాసా గుర్తించింది. దీనికి '2025 పీఎన్7'గా పేరు పెట్టింది. యూనివర్సిటీ ఆఫ్ హవాయి గుర్తించిన ఈ గ్రహశకలాన్ని నాసా అధికారికంగా 'క్వాసీమూన్'(పాక్షిక చంద్రుడు) గా ధ్రువీకరించింది. ఇది 18 నుంచి 36 మీటర్ల వెడల్పుతో దాదాపు ఒక చిన్న భవనం అంత ఎత్తు ఉంది. అంతరిక్ష ప్రమాణాలప్రకారం ఇది చిన్నదే అయినప్పటికీ భూమికి పొరుగునే ఉండటం విశేషం. ఇది మన చంద్రుడిలా భూమి గురుత్వాకర్షణ శక్తికి లోను కాలేదు. కాకపోతే ఒకే ట్రాక్‌పై మనతో పరుగు తీస్తున్న 'స్నేహపూర్వక రన్నర్'లా ఉందని శాస్త్రవేత్తలు పోల్చారు. సూర్యుడి చుట్టూ తిరిగేటప్పుడు ఇది భూమిని అనుసరిస్తున్నట్టు కనిపిస్తుంది. '2025 పీఎన్7' గత 60 సంవత్సరాలుగా భూమితో దాదాపు ఒకే వేగంతో, ఒకే కక్ష్యలో ప్రయాణిస్తున్నట్టు అంచనా వేస్తున్నారు. ప్రస్తుత కక్ష్య స్థిరంగా ఉంటే 2083 వరకు ఇది మనతోనే ఉంటుంది. ఆ తర్వాత ఇది అంతరిక్షంలోకి వెళ్లిపోయే అవకాశం ఉంది. ఇది మన భూమికి అత్యంత దగ్గరగా వచ్చినప్పుడు 40లక్షల కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. ఇది మన చంద్రుడి దూరం కంటే 10 రెట్లు ఎక్కువ. సూర్యుడు, ఇతర గ్రహాల గురుత్వాకర్షణ ప్రభావం వల్ల ఇది 1.7 కోట్ల కిలోమీటర్లు ప్రయాణించగలదు. క్వాసీ మూన్స్ చాలా అరుదైన వి. ఇప్పటి వరకు శాస్త్రవేత్తలు కేవలం ఎనిమిదింటిని మాత్రమే గుర్తించారు. ఈ గ్రహశకలాలు గతిశీలతను, అంతరిక్షంలో భూమి గురుత్వాకర్షణ ప్రభావాన్ని తెలుసుకునేందుకు ఉపయోగపడతాయి.

# మహిళలను ఉగ్రకుట్రలోకి లాగే యత్నం

## ఉగ్రవాదంపై జైషే ఆన్‌లైన్ కోర్సులకు ప్లాన్
## పలు జాతీయ మీడియాల్లో కథనాలు

ఇస్లామాబాద్, : మహిళలను మతపరమైన ఉగ్రవాదంలోకి లాక్కొచ్చేందుకు జిహాదీ గ్రూపులు కొత్త స్కెచ్ వేస్తున్నాయి. దీంతో తమ ఉగ్రముఠాను విస్తరించాలన్న కుట్రలతో పనిచేస్తున్నట్లు సమాచారం. పహల్గాం దాడికి ప్రతీకారంగా భారత్ జరిపిన 'ఆపరేషన్ సిందూర్' అనంతరం తమ నెట్‌వర్క్‌ను విస్తరించుకునేందుకు తొలిసారి ప్రత్యేకంగా జైషే మహిళా బ్రిగేడ్‌ను ఏర్పాటుచేసినట్లు ఇటీవల నిఘా వర్గాలు వెల్లడించాయి. ఈ నేపథ్యంలో కొత్తగా ఏర్పాటైన జైషే మహమ్మద్ ఉగ్ర సంస్థ మహిళలకు ఉగ్రవాదంపై ఆన్‌లైన్ కోర్సులు నిర్వహించనున్నట్లు నిఘావర్గాలను ఉటంకిస్తూపలు ఆంగ్ల మీడియా కథనాలు తెలిపాయి. ఈ కోర్సుకు 'తౌఫత్ అల్ ముమినాత్'గా పేరు పెట్టినట్లు తెలుస్తోంది. జైషే చీఫ్ మసూద్ అజార్ చె÷-లలెళు సాదియా అజార్, సమైరా అజార్ దీనికి నాయకత్వం వహిస్తున్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో బహవల్‌పూర్‌లోని జైషే ప్రధాన కేంద్రంపై భారత్ బాంబులు జారవిడిచిన సంగతి తెలిసిందే. ఆ దాడుల్లో మసూద్ అజార్ కుటుంబానికి చెందిన 10 మంది మృతి చెందారు. మృతుల్లో మసూద్ బావ, సాదియా భర్త యూసఫ్ అజార్ కూడా ఉన్నాడు. కాగా మసూద్ మరో సోదరి సమైరా భర్త.. పుల్వామా ఉగ్రదాడి కుట్రదారు ఉమర్ ఫరూక్ గతంలో భారత భద్రతా దళాల ఎన్‌కౌంటర్‌లో మరణించాడు. ప్రస్తుతం వీరిరువురూ మహిళా బ్రిగేడ్ సభ్యులకు ఆన్‌లైన్ కోర్సులో మతపరమైన, జిహాద్‌కు సంబంధించిన పాఠాలను బోధించనున్నట్లు నిఘా వర్గాలు పేర్కొన్నాయి. ఇతర మహిళలను కూడా ఉగ్రవాదం వైపు ఆకర్షించడానికి ఈ బ్రిగేడ్ సభ్యులు పని చేస్తున్నట్లు తెలిపాయి. ఈ మహిళ బ్రిగేడ్‌లో జైషే కమాండర్ల భార్యలతో పాటు బహవల్‌పూర్, కరాచీ, ముజఫరాబాద్, కోట్లీ, హరీపూర్ వంటి ప్రాంతాల్లో ఆర్థికంగా బలహీన వర్గాలకు చెందిన మహిళలను సభ్యులుగా నియమించు కున్నట్లు తెలుస్తోంది. నవంబర్ 8 నుంచి సెషన్లు ప్రారంభం కానున్నాయని.. ఇందులోభాగంగా ప్రతిరోజు 40నిమిషాల పాటు మసూద్ చె÷-లలెళ్లు, కమాండర్ల కుటుంబసభ్యులు మహిళలకు పాఠాలు బోధిస్తారని నిఘా వర్గాలు పేర్కొన్నాయి. ఇందుకోసం మహిళా బ్రిగేడ్‌లోని సభ్యుల నుంచి కొంత మొత్తంలో విరాళాలు కూడా సేకరిస్తున్నట్లు సమాచారం. ఈ కొత్త మహిళా బ్రిగేడ్ భారత్‌లో తన నెట్‌వర్క్‌ను ఏర్పాటుచేసే అవకాశం ఉందని ఇటీవల నిఘా వర్గాలు హెచ్చరించాయి. సోషల్ మీడియా, ఆన్‌లైన్ నెట్‌వర్క్‌లతో జమ్మూకశ్మీర్, యూపీ వంటి ప్రాంతాల్లో మహిళలను ఈ బ్రిగేడ్‌లో చేరేలా ఆకర్షించే ప్రమాదం ఉందని నిఘా వర్గాలు హెచ్చరించడంతో భారత అధికారులు అప్రమత్తమైనట్లు సమాచారం.

## బంగారం అవకతవకల కేసు..
# శబరిమల మాజీ అధికారిని కస్టడీలోకి తీసుకున్న సిట్..!

శబరిమల ఆలయ బంగారం అవకతవకలకు సంబంధించిన కేసులో ప్రత్యేక దర్యాప్తు బృందం మాజీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మురారి బాబును కస్టడీలోకి తీసుకుంది. రాత్రి 10 గంటల ప్రాం తంలో కొట్టాయం జిల్లాలోని ఆయన నివాసంలో అదుపులోకి తీసుకు న్నారు. 2019లోనే ఆలయంలో అవకతవకలు జరిగినట్లుగా ఆరోపణ లుండగా.. ఆ సమయంలోనే అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌గా ఉన్నారు. ట్రావెన్‌కోర్ దేవస్థానం బోర్డు ఆయనను సస్పెండ్ చేసింది.

సిట్ ఆయనను అదుపులోకి తీసుకొని తిరువనంతపురంలోని సిట్ కార్యాల యానికి తరలించారు. బంగారం ఫ్రాడ్ కేసులో సిట్ రెండు వేర్వేరు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసింది. ప్రధాన నిందితుడు ఉన్ని కృష్ణన్‌తో పాటు పది మందిని నిందితులుగా పేర్కొంది. రెండు ఎఫ్ఐఆర్‌లలో మురారిబాబును నిందితుడిగా చేర్చింది. 2019 నుంచి 2024 వరకు జరిగిన కుట్రలో బాబు కీలక లింక్‌గా సిట్ భావిస్తున్నది. అయితే, ఈ స్కామ్ వెలుగులోకి వచ్చినప్పటి నుంచి మురారి బాబు తన పాత్ర ఉన్నట్లుగా వచ్చిన ఆరోపణలను ఖండించారు. తాను ప్రాథమిక నివేదికను మాత్రమే సమర్పించానని.. తుది ఆమోదం ఉన్నతాధికా రుల నుంచి వచ్చిందని చెప్పుకొచ్చారు. మరో వైపు సిట్ ఈ కేసులో సాక్షుల వాంగ్మూలం నమోదు చేసుంది.

# చెత్తతో కరెంట్ తయారీ



తిరుపతి, : తిరుపతిలో చెత్తతో కరెంటు తయారు చేసే ప్లాంట్ మళ్ళీ మొదలైంది! 2016లో ఆగిపోయిన ఈ ప్రాజెక్టును ఇప్పుడు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ముందుకు తెచ్చింది. 33 ఎకరాల్లో 12 మెగావాట్ల ప్లాంట్ ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఈ మేరకు మంత్రి ఆదేశాలతో కసరత్తు చేస్తున్నారు. చెత్తను వేరు చేసి, మండించి, విద్యుత్ ఉత్పత్తి చేస్తారు. దీనితో తిరుపతి చెత్త సమస్యకు పరిష్కారం దొరుకుతుందని ఆశిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొత్త పవర్ ప్లాంట్ ఏర్పాటు చేయబోతోంది. తిరుపతి సమీపంలో చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి చేసే ప్లాంట్ ఏర్పాటుకు మళ్లీ ప్రయత్నాలు మొదలయ్యాయి. 2016లో రూ.100 కోట్లతో 12 మెగావాట్ల సామర్థ్యంతో ఈ ప్లాంట్ పెట్టాలని అనుకున్నారు. అప్పట్లో జిందాల్ సంస్థ, రాష్ట్ర ప్రభుత్వం మధ్య ఒప్పందం కూడా జరిగింది. కానీ స్థలం దొరక్క ఆగిపోయింది.. దీంతో ఆ ప్రాజెక్ట్ అక్కడితో ఆగిపోయింది. ఇప్పుడు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఈ ప్రాజెక్టును మళ్లీ ముందుకు తెచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం తిరుపతి క్లస్టర్ పరిధిలో 33 ఎకరాల స్థలాన్ని గుర్తించాలని జులైలో ఆదేశాలు ఇచ్చింది. పురపాలక శాఖ మంత్రి నారాయణ కూడా ఈ విషయంలో ఆలస్యం చేయొద్దని అధికారులకు సూచించారు. దీంతో అధికారులు ప్లాంట్ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ ప్లాంట్ వస్తే తిరుపతిలో చెత్త సమస్యకు పరిష్కారం దొరుకుతుందని భావిస్తున్నారు. తిరుపతి సమీపంలో చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి చేసే ప్లాంట్ ఏర్పాటు చేస్తే.. ఈ ప్లాంట్‌లో, ముందుగా చెత్త బరువును తూకం వేస్తారు. ఆ తర్వాత, అందులోని లోహాలు, కరగని ప్లాస్టిక్, టైర్లు, గాజు వస్తువులు, భవనాల వ్యర్థాలు వంటి వాటిని వేరు చేస్తారు. మండేందుకు అనువైన చెత్తను ఒక నిల్వ కేంద్రంలో (స్టోరేజ్ పిట్) నింపుతారు. ఈ నిల్వ కేంద్రంలో ఏడు వేర్వేరు భాగాలు ఉంటాయి. ప్రతి రోజు ఒక భాగంలో చెత్తను నిల్వ చేయడం ద్వారా, దానిలోని తడి శాతాన్ని తగ్గిస్తారు . ఎనిమిదో రోజున, ఆటోమెటిక్ క్రేన్ల సహాయంతో స్టోరేజ్ పిట్ నుంచి చెత్తను బాయిలర్‌లోకి పంపుతారు. బాయిలర్‌లో చెత్తను మండించడం వల్ల అందులోని నీరు ఆవిరిగా మారుతుంది. ఈ ఆవిరి శక్తిని ఉపయోగించి విద్యుత్తును ఉత్పత్తి చేస్తారు. ఉత్పత్తి అయిన విద్యుత్తును బాయిలర్ పక్కనే ఉన్న స్విచ్ యార్డుకు పంపిస్తారు. అక్కడి నుంచి, ఈ విద్యుత్తును ఏపీఎస్పీడీసీఎల్ గ్రిడ్‌కు అనుసంధానం చేస్తారు. ఈ విధంగా, వ్యర్థాలను ఉపయోగకరమైన విద్యుత్తుగా మార్చే ప్రక్రియ జరుగుతుంది. ఈ పద్ధతి పర్యావరణానికి మేలు చేయడంతో పాటు, విద్యుత్ అవసరాలను తీర్చడంలో కూడా సహాయపడుతుంది. చెత్తను వేరు చేయడం, నిల్వ చేయడం, ఆపై మండించి విద్యుత్ ఉత్పత్తి చేస్తారు. చెత్తను బాయిలర్‌లో కాల్చినప్పుడు, వెలువడే వాయువులను ఫ్లూగ్యాస్ క్లీనింగ్ పద్ధతిలో శుద్ధి చేస్తారు.

ఈ ప్రక్రియలో స్లాక్డ్ లైమ్, యాక్టివేటెడ్ కార్బన్ వంటివి వాడతారు. శుద్ధి చేసిన వాయువులను 65 మీటర్ల ఎత్తులో ఉన్న పొగగొట్టం ద్వారా బయటకు వదులుతారు. చెత్తను కాల్చగా 14 శాతం ఫ్లైయాష్ మిగులుతుంది. ఈ ఫ్లైయాష్‌తో రోజుకు 7500 ఇటుకలు తయారు చేయవచ్చు. ఇలా చేయడం వల్ల వ్యర్థాల నిర్వహణతో పాటు, ఇటుకల తయారీకి అవసరమైన ముడిసరుకు కూడా లభిస్తుంది.

# అమెరికాలో నో కింగ్స్ ఉద్యమం

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 2.0 పాలనపై ఏడాది తిరగకుండానే అమెరికాన్లు తిరుగుబాటు షురూ చేశారు. ట్రంప్ అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించారు. మొదటి రోజు నుంచే సంచలన నిర్ణయాలు. అడ్మినిస్ట్రేటివ్ ఆర్డర్లు జారీ చేస్తూ అందరిలో భయం సృష్టించారు. రోజురోజుకూ తన పరిధిని మించి నిర్ణయాలతో ఇటు అమెరికన్లు.. అటు ప్రపంచ దేశాలు నిత్యం భయప దుతున్నాయి. ఈ నేపథ్యంలో అమెరికా వ్యతిరేక శక్తులు పెరుగుతున్నా యి. తన నిర్ణయమే ఫైనల్ అన్నట్లు ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలకు వ్యతిరేకంగా ఇదే తరుణంలో ట్రంప్ వేధింపులతో విసిగిపోయిన అమెరికన్లు ట్రంప్‌కు వ్యతిరేకంగా ఉద్యమం మొదలు పెట్టారు. అక్టోబర్ 18న అమెరికా అంతటా, అలాగే మిత్ర దేశాల్లోనూ 'నో కింగ్స్' పేరుతో భారీ నిరసనలు జరిగాయి. ఇది కేవలం రాజకీయ కార్యక్రమం కాదు.. రాజ్యాధికారానికి వ్యతిరేకంగా ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించే ఉద్యమంగా నిరసనకారులు పేర్కొంటున్నారు. దాదాపు 2,700 నగరాల్లో ఆందోళనలు జరగడం అమెరికా అధ్యక్షుడిపై వ్యతిరేకతకు అద్దం పడుతోంది. ఇందులో సుమారు 70 లక్షల మందికి పైగా పాల్గొన్నారు. ఈ ఉద్యమానికి ప్రేరణ.. 2016లో ప్రారంభమైన 'ఇండివైజబుల్' అనే సంస్థ నుండి వచ్చింది, ఇది మొదట ట్రంప్ అనుసరించే విధానాలకు వ్యతిరేకంగా ఏర్పడింది. ఇప్పుడు, వేలాది సంస్థలు కలిసి ఈ ఉద్యమానికి దిశానిర్దేశం చేస్తున్నాయి. అమెరికన్ సివిల్ లిబర్టీస్ యూనియన్, టీచర్స్ ఫెడరేషన్, మూవ్ ఆన్ వంటి సంస్థలు ఇందుకు తోడ్పడుతున్నాయి. తాజాగా ఉద్యమకారులు.. ఒక కొత్త సూత్రాన్ని ప్రవేశపెట్టారు. దేశంలో కనీసం 3.5 శాతం ప్రజలు స్థిరంగా వీధుల్లోకి దిగితే ప్రభుత్వం మారే అవకాశం ఉందని పేర్కొంటున్నారు. ఇది ఎరికా చెనోవెత్, మారియా స్టీఫెన్ వంటి రాజకీయ శాస్త్రవేత్తల పరిశోధన ఆధారంగా రూపొందించారు. ఈ సిద్ధాంతం ఉద్యమానికి శాస్త్రీయ చట్టబద్ధతను ఇచ్చినా, దానికీ పరిమితులు ఉన్నట్టు నిపుణులు కూడా సూచిస్తున్నారు. ప్రజలు, స్వతంత్ర సంస్థలు ట్రంప్‌పై అనేక ఆరోపణలు చేస్తున్నారు. పాలనా తీరుపై అభ్యంతరాలు చెబుతున్నారు.

# ఇందిరమ్మ జాబితాలో అనర్హులు..!

అదిలాబాద్, : తెలంగాణ ప్రభుత్వం పేదవారి సొంతింటి కలను సాకారం చేయడానికి ప్రారంభించిన ఇందిరమ్మ ఇళ్ల పథకం అందరికీ తెలిసిందే..! తొలి విడతలో ప్రతి నియోజకవర్గం నుంచి 3,500 మందికి ఇందిరమ్మ ఇళ్లను కేటాయించారు. ప్రస్తుతం ఈ ఇళ్లన్నీ నిర్మాణ దశలో ఉన్నాయి. వచ్చే ఆగస్టు 15 నాటికి పెద్ద ఎత్తున ఇళ్ల నిర్మాణం పూర్తిచేసి, ఒకేసారి భారీ స్థాయిలో గృహప్రవేశం కార్యక్రమాన్ని నిర్వహించేందుకు అధికారులు సన్నద్ధతలో ఉన్నారు.అయితే తాజాగా ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సంబంధించి ఒక కీలక అప్‌డేట్ వెలుగులోకి వచ్చింది. హౌసింగ్ వెరిఫికేషన్ అధికారులు చేపట్టిన తనిఖీల్లో 1,950 మంది అనర్హులు ఈ పథకం ద్వారా ఇళ్లు పొందినట్లు గుర్తించారు. దీంతో అధికారుల నిర్ణయంపై చర్యలు తీసుకుంటూ, వారి ఇళ్లను రద్దు చేశారు. మరోవైపు శాఖపరమైన చర్యలకు సిద్ధమవుతున్నారు అధికారులు.ప్రభుత్వం అర్హులకే ఇళ్లు అందించాలనే ఉద్దేశంతో పక్కగా చర్యలు తీసుకుంటున్నా.. కొన్ని గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శుల నిర్లక్ష్యంతో అనర్హులకూ ఈ పథకం కింద ఇళ్లు మంజూరయ్యాయి. వారు అప్‌లోడ్ చేసిన ఫొటోల ఆధారంగా, ముందుగానే బేస్‌మెంట్ వరకు నిర్మాణం చేసిన వారికి కూడా అప్రూవల్స్ లభించాయి. ఈ విషయంపై హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ గౌతమ్ సీరియస్‌గా తీసుకున్నారు. బేస్‌మెంట్ పూర్తయిన తరువాత తొలి విడతలో రూ. లక్ష చెల్లించే సమయంలో ఈ అనర్హులను గుర్తించినట్లు ఎండీ గౌతమ్ తెలిపారు. వెంటనే వీరికి మంజూరు చేసిన ఇళ్లను రద్దు చేసి, వారి స్థానంలో కొత్త లబ్ధిదారులను ఎంపిక చేయాలని జిల్లా కలెక్టర్లకు



ఆదేశాలు జారీ చేశామని ఆయన చెప్పారు. అంతేకాక, దీనికి బాధ్యులైన పంచాయతీ సెక్రటరీలను సస్పెండ్ చేసినట్లు వెల్లడించారు. మొదటి విడతలో సొంత భూమి ఉండి, ఇల్లు లేని వారికి మాత్రమే ఇందిరమ్మ ఇళ్లను కేటాయిస్తున్నామని గౌతమ్ స్పష్టం చేశారు. కానీ తనిఖీల్లో బయటపడిన 1,950 మంది గతంలోనే ఇంటి నిర్మాణం ప్రారంభించి బేస్‌మెంట్ వరకూ నిర్మించారని పేర్కొన్నారు. అధికారుల తనిఖీల ప్రకారం, పథకం కింద దశల వారీగా అనేక స్థాయిల్లో పరిశీలన, అనంతరం కలెక్టర్ ఆమోదం ద్వారా లబ్ధిదారులకు బిల్లులు చెల్లించడం జరుగుతుందని హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ గౌతమ్ తెలిపారు. అయినప్పటికీ కొన్ని చోట్ల గల అలసత్వం వల్ల అనర్హులకు కూడా ఇళ్లు మంజూరయ్యాయని వివరించారు. ఈ అంశంపై అధికారులు తగిన చర్యలు తీసుకుంటూ, పథకం నిజమైన అర్హుల చేతికి చేరేలా చర్యలు ముమ్మరం చేశారు.

# ఆర్‌టిసిలో ఆన్ కాల్ డ్రైవర్లు!

**- నియామకాలు లేకుండా దినసరి కార్మికులతో నెట్టుకొస్తున్న అధికారులు**

**- ప్రయాణికుల భద్రత గాలిలో దీపం**

గుంటూరు : ఆర్‌టిసిలో గత కొన్నేళ్లుగా నియామకాలు నిలిచిపోయాయి. ఆర్‌టిసిని పబ్లిక్ రంగ సంస్థ నుంచి ప్రభుత్వం పరిధిలోకి తీసుకున్న తరువాత అభివృద్ధి గురించి పాలకులు పట్టించుకోవడం మానేశారు. దాదాపు ఎనిమిదేళ్లుగా కొత్త బస్సులు లేవు. డ్రైవర్లు, కండక్టర్ల నియామకాల ఊసేలేదు. దీంతో ఆర్‌టిసి బస్సుల స్థానంలో అద్దె బస్సుల ఆధిపత్యం సంస్థలో పెరిగిపోతోంది. పరిమితికి మించి అద్దె బస్సులు తీసుకుంటున్నారు. ప్రస్తుతం ఉన్న సర్వీసుల్లో 30 శాతం అద్దె బస్సులు ఉన్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఆర్‌టిసికి డ్రైవర్ల కొరత వెంటాడుతోంది. దీంతో రోజువారి వేతనంతో అప్పటికప్పుడు కాల్ డ్రైవర్లను నియమిస్తున్నారు. పనిచేస్తున్న డ్రైవర్లతో డబుల్ డ్యూటీలు చేయిస్తున్నారు. వారి ఆరోగ్యం దెబ్బతింటుందని తెలిసినా శాశ్వత డ్రైవర్లు డబుల్ డ్యూటీలు చేయకతప్పడం లేదు. అయినా డ్రైవర్ల కొరత అధికంగా ఉండడంతో ఆర్‌టిసిలో కాల్ డ్రైవర్ల నియామకం గత కొంతకాలంగా కొనసాగుతోంది. లారీలు, టిప్పర్లు, ట్రాక్టర్లు నడుపుకునే వారిని ఆహ్వానిస్తున్నారు. వారికి ఆర్‌టిసి బస్సులు అప్పగిస్తున్నారు. 50 నుంచి 70 మంది వరకు ప్రయాణించే ప్రయాణికుల భద్రతను ఫణంగా పెట్టి తాత్కాలిక ప్రాతిపదికన ఆన్ కాల్ డ్రైవర్లుగా పనిచేసేందుకు మీడియాకు ప్రకటనలు ఇస్తున్నారు. గత కొన్ని రోజులుగా గుంటూరు, పల్నాడు జిల్లాలోని వివిధ డిపోల నుంచి ఈ తరహా ప్రకటనలు ఎక్కువగా వస్తున్నాయి. వీటిపై పేపర్లకు, టివిలకు అధికారిక ప్రకటనలు ఇవ్వడం లేదు. కేవలం ప్రెస్‌నోట్ తరహా ప్రకటనలు మాత్రమే ఇస్తున్నారు. తాజాగా నర్సరావుపేట



డిపో మేనేజరు ప్రకటనలో 'ఆర్‌టిసిలో ఆన్ కాల్ డ్రైవర్లుగా చేసేందుకు అప్లికేషన్లు తీసుకొంటున్నాం. డ్రైవర్‌గా చేరేందుకు 8వ తరగతి చదవి ఉండాలి. హెవీ వెహికల్ లైసెన్సు వచ్చి ఒకటిన్నర సంవత్సరం పూర్తయి ఉండాలి. ఎపిఎస్‌ఆర్‌టిసి నిబంధనల ప్రకారం డ్రైవింగ్ చేసిన వారికి ప్రతి రోజు రూ.800 జీతం. 12 గంటలు పని చేయాల్సి ఉంటుంది. అర్హతలు ఉన్నవారు ఫోన్ నెంబర్ చేసి వివరాలు తెలియజే యాలి'. అని ఉంది. వీరిని ఎప్పుడు అవసరమైతే అప్పుడు వినియోగిం చుకోవడం, ఆ తరువాత వారిని తొలగించడం పరిపాటిగా మారింది. తాత్కాలిక ప్రాతిపదికన దినసరి వేతనంతో గత కొన్ని నెలలుగా ఈ నియామకాలు కొనసాగుతున్నాయి.

కండక్టర్లు లేకుండా డ్రైవర్లకు టిమ్‌లు ఇచ్చి బస్సులను నడపడం, అలాగే నాన్ స్టాప్ బస్సులను పెంచి రూ.7 వేల నుంచి రూ.8 వేల వేతనంతో యువతీ యువకులతో రోజు కనీసం పది సర్వీసులకు టిక్కెట్లు కొట్టించడం గత కొంత కాలంగా ఆర్‌టిసిలో కొనసాగుతోంది. గ్యారేజిల్లో కూడా తాత్కాలిక ప్రాతిపదికన ఉద్యోగులతోనే మరమ్మతులు చేయిస్తున్నారు. నియామకాలు లేకుండా తాత్కాలిక వేతనాలతో ప్రగతి రథ చక్రాన్ని నడుపుతున్నారు.

# బీటెక్ రెండేళ్లు చదివాక బయటికి వెళ్లే అవకాశం!

హైదరాబాద్, : బీటెక్ కోర్సులు, సిలబస్ నవీకరణకు సంబంధించిన జేఎన్‌టీయూ రెగ్యులేషన్-25 ముసాయిదా సిద్ధం అయింది. ఈ సంవత్సరం సిలబస్‌లో మార్పులు, కోర్సు అమరిక (స్ట్రక్చర్)పై ఇప్పటికే బీవోఎస్ (బోర్డ్ ఆఫ్ స్టడీస్) సమావేశాలు ముగిసిన విషయం తెలిసిందే.కాలేజీల ప్రిన్సిపాళ్ల నుంచి సూచనలు, సలహాలు : యూనివర్సిటీ అధికారులు, గుర్తింపు పొందిన కాలేజీల ప్రతినిధులతో పాటు ఐఐటీ, ఎన్‌ఐటీ, వివిధ పరిశ్రమల నిపుణుల సూచనల మేరకు వర్సిటీ అకడమిక్ అండ్ ప్లానింగ్ (డీఏపీ) అధికారులు గురువారం ముసాయిదాను సిద్ధం చేశారు. ఉపకులపతి టి.కిషన్‌కుమార్ రెడ్డి ఆమోదం మేరకు డీఏపీ డైరెక్టర్ వి.కామాక్షి ప్రసాద్ దీన్ని డీఏపీ వెబ్‌సైట్‌లో అందుబాటులోకి తీసుకుని వచ్చారు. ఈ ముసాయిదాపై కాలేజీల ప్రిన్సిపాళ్ల నుంచి సూచనలు, సలహాలకు శనివారం రాత్రి వరకు అవకాశం అచ్చారు. అనంతరం ఆర్-25 తుది నివేదిక తయారవుతుంది.ఇప్పటివరకు నాలుగు సంవత్సరాల బీటెక్ కోర్సులో 160 క్రెడిట్లు ఉండేవి. ప్రతి స్టూడెంట్‌కు తప్పనిసరిగా 160 రావాల్సిందే. అప్పుడే యూజీ పట్టా వస్తోంది. దీనిలో మార్పు చేస్తూ మొత్తం క్రెడిట్లను 164కు పెంచుతూ అందులో 4క్రెడిట్లకు మినహాయింపును ఇచ్చారు. అంటే 164లో160 క్రెడిట్లు వస్తే పట్టా సాధించవచ్చు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ద్వితీయ, తృతీయ ఏడాదిలో ఉండే 4 నైపుణ్యాభివృద్ధి శిక్షణ సబ్జెక్టులకు ఒక్కోదానికి ఒక క్రెడిట్ ఇస్తారు.బీటెక్ రెండు సంవత్సరాలు చదివిన తరువాత కోర్సునుంచి బయటికి వెళ్లాలని అనుకుంటేఅవకాశం కల్పిస్తూ, రెండు సంవత్సరాలకు డిప్లొమా సర్టిఫికెట్ ఇస్తారు. తరువాత స్టూడెంట్? బీటెక్‌లో తిరిగి చేరాలని అనుకుంటే మొదట ప్రవేశించిన సంవత్సరం నుంచి ఎనిమిది సంవత్సరాలలోపు ఎప్పుడైనా మూడో ఏడాది నుంచి ఇంజినీరింగ్ కోర్సును పూర్తి చేసే అవకాశం కల్పించారు.మాసివ్ ఓపెన్ ఆన్‌లైన్ కోర్సుల (మూక్స్)ను స్టూడెంట్స్? ముందస్తుగానే పూర్తి చేసుకునే అవకాశం ఇచ్చారు. పర్యావరణశాస్త్రం, భారతీయ జ్ఞాన పద్ధతులు, భారత రాజ్యాంగం కోర్సులకు క్రెడిట్ ఇస్తున్నారు.ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో ఒక సెమిస్టర్ ఎగ్జామ్? రాయలేకపోయిన స్టూడెంట్స్? తిరిగి పరీక్ష రాసుకునేందుకు సీబీటీ (కంప్యూటర్ ఆధారిత పరీక్ష)ను ప్రవేశపెట్టనున్నారు.ప్రతి కోర్సులో మైనర్ ప్రోగ్రామ్‌లు జత చేశారు. ఇంజినీరింగ్ రెండో సంవత్సరం నుంచే పరిశ్రమల స్థాపన దిశగా స్టూడెంట్స్?ను ప్రోత్సహించేలా స్టార్టప్‌లతో పాటు ఆంత్రప్రెన్యూర్‌షిప్ అవకాశాలను కల్పిస్తారు. గణిత ప్రయోగశాలలు సైతం ఏర్పాటు చేయనున్నారు.

**విదేశీ యూనివర్సిటీలతో ఒప్పందం:**

తెలంగాణ రాష్ట్ర విద్యార్థుల హైదరాబాద్?లోని జేఎన్?టీ యూనివర్సిటీ అద్భుతమైన అవకాశం కల్పిస్తోంది.జర్మనీలో ఇంజినీరింగ్, ఎం.ఎస్.చేయడానికి, డ్యూయల్ డిగ్రీ, ఇంటిగ్రేటెడ్? ఇంజినీరింగ్ కోర్సులను అందించేందుకు జర్మనీలోని రెండు విశ్వవిద్యాలయాలతో జేఎన్‌టీయూ ప్రతినిధులు ఒప్పందం కుదుర్చుకున్నారు.బాడెన్ ఊటెన్ బర్గ్‌లోని కేఎఫ్‌ఆర్ యూనివర్సిటీ, హాసెన్ రాష్ట్రంలోని కాసెల్ యూనివర్సిటీ ప్రతినిధులతో జేఎన్టీయూ ఉపకులపతిటి.కిషన్ కుమార్ రెడ్డి ఒప్పందాలు కుదుర్చుకున్నారు. ఇంజినీరింగ్,ఎంటెక్ కోర్సుల్లో అడ్మిషన్లు పొందేందుకు జేఈఈమెయిన్స్,ఎప్‌సెట్‌లలో మెరుగైన ర్యాంకులు సాధించిన విద్యార్థులు, సీబీఎస్‌ఈ 12వ తరగతిలో అత్యుత్తమ జీపీఏ కలిగిన విద్యార్థులే అర్హులని రిజిస్ట్రార్ డాక్టర్ కేవీరావు ఈ మేరకు వెల్లడించారు.

# స్పాంజ్ పార్కుల ఆవశ్యకత..

వరంగల్, : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో వరద నీరు వృథాగా పోకుండా అధికారులు చర్యలు చేపట్టారు. ముఖ్యంగా గ్రేటర్ వరంగల్ పరిధిలోని అధికారులు వరదల నియంత్రణకు స్పాంజ్ పార్కులు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. వరంగల్, హనుమకొండ ప్రాంతాల్లోని ముంపు సమస్య అధికంగా ఉండటంతో.. రహదారులు, లోతట్టు ప్రాంతాల్లోని వర్షపు నీటిని ఒడిసి పట్టేందుకు ఈ పార్కులను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రతిపాదనలు పంపినట్లు సీడీఎంఏ టీకే. శ్రీదేవి ఆదేశించారు. దీనికి సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో.. వరద నీరు వృథాగా పోకుండా అధికారులు కీలక చర్యలు చేపడుతున్నారు. ముఖ్యంగా గ్రేటర్ వరంగల్ పరిధిలోని అధికారులు వరదల నియంత్రణకు 'స్పాంజ్ పార్కులను' ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. వరంగల్, హనుమకొండ ప్రాంతాల్లో ముంపు సమస్య ఎక్కువగా ఉన్నందున, రహదారులు, లోతట్టు ప్రాంతాల్లోని వర్షపు నీటిని భూమిలోకి ఇంకించడానికి ఈ పార్కులను ఏర్పాటు చేస్తున్నట్లు సీడీఎంఏ టీకే. శ్రీదేవి ఆదేశాలు జారీ చేశారు.స్పాంజ్ పార్కులు అనే ఆలోచన చెన్నై నగరం నుంచి ప్రేరణ పొందింది. సుమారు 11 ఏళ్ల క్రితం చెన్నై నగరాన్ని వరదలు తీవ్రంగా ముంచెత్తాయి. రహదారులు, కాలనీలు, విమానాశ్రయం పూర్తిగా నీట మునిగి ఐదు, ఆరు రోజుల పాటు జనజీవనం స్తంభించింది. ఈ అనుభవం నుంచి పాఠాలు నేర్చుకొని, వరద ముంపును తగ్గించడానికి చెన్నైలో 57 స్పాంజ్ పార్కులను ప్రతిపాదించగా, ప్రస్తుతం 21 పార్కులు నిర్మాణ దశలో ఉన్నాయి.స్పాంజ్ పార్కులు అనేక ప్రయోజనాలను అందిస్తాయి.. వాటిలో వర్షపు నీటిని నిల్వ చేయడం ద్వారా వరదల తీవ్రతను గణనీయంగా తగ్గిస్తాయి. ఈ పార్కులలో నిల్వ ఉన్న నీరు భూమిలోకి ఇంకి, భూగర్భ జలాల మట్టాన్ని పెంచుతుంది, తద్వారా వేసవిలో ఎదురయ్యే నీటి ఎద్దడిని అధిగమించవచ్చు. ఈ పార్కులను పచ్చదనంతో నిండిన ప్రాంతాలుగా అభివృద్ధి చేయవచ్చు.. ఇది నగరంలో పచ్చదనాన్ని పెంచడానికి దోహదపడుతుంది. అంతే కాకుండా.. ఈ పార్కుల నిర్మాణం తక్కువ ఖర్చుతో కూడుకున్నది.. కానీ ఎక్కువ ప్రయోజనాలను అందిస్తుంది.గ్రేటర్ వరంగల్ పరిధిలో 45 లోతట్టు ప్రాంతాలు.. అలాగే వరంగల్, హనుమకొండ ప్రాంతాల్లో 25 ప్రధాన రహదారులకు తరచుగా వరద ముంపు సమస్య ఉంది. ఇలాంటి ప్రాంతాల్లోనే స్పాంజ్ పార్కులు ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని రాష్ట్ర పురపాలక శాఖ సంచాలకురాలు ఆదేశించారు. వరంగల్, హనుమకొండలోని కొన్ని కీలక ప్రాంతాలు, ఇక్కడ స్పాంజ్ పార్కులను ఏర్పాటు చేయాలని ఇంజినీర్లు సూచిస్తున్నారు. కాజీపేట ఎన్‌ఐటీ, హనుమకొండ వడ్డేపల్లి సెంటర్, అదాలత్ సెంటర్, నక్కలగుట్ట, కేయూసీ కూడలి, హనుమకొండ చౌరస్తా, అలంకార్, వరంగల్‌లో ములుగురోడ్, ఎంజీఎం సెంటర్, కాశీబుగ్గ, వరంగల్ అండర్‌బ్రిడ్జి, హంటర్‌రోడ్, పాపయ్యపేట వంటి ప్రాంతాల్లో వీటిని నిర్మించనున్నట్లు తెలుస్తోంది.నక్కలగుట్ట సర్కిల్ కార్యాలయ ఆవరణలో ఇప్పటికే స్పాంజ్ పార్కు తరహాలో భారీ ఇంకుడు గుంత నిర్మాణం జరుగుతోంది. ఇది 9/5 అడుగుల పొడవు, 6/4 అడుగుల వెడల్పుతో 228 క్యూబిక్ మీటర్ల లోతు ఉంటుంది. ఇలాగే హసన్‌పర్తి, చింతగట్టు, టేకులగూడెం,తరాలపల్లి విలీన గ్రామాల్లో కూడా ఇలాంటి ప్రాజెక్టులు మొదలయ్యాయి. ఈ నమూనాను అనుసరించి, వరంగల్, హనుమకొండ ప్రాంతాల్లో స్పాంజ్ పార్కుల ఏర్పాటుకు తగిన స్థలాలను గుర్తించాలని కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్‌అధికారులను ఆదేశించారు. ఈ చర్యలతో వర్షాకాలంలో ప్రజలకు వరద కష్టాలు తీరుతాయని అధికారులు ఆశిస్తున్నారు.

# వారసత్వంలో ప్రాచీన సాంస్కృతిక



**-నేతన్నలను వెలుగులోకి తెచ్చిన కవులు, రచయితలు**

**-దేశంలో రెండవ అతి పెద్ద ఉపాధి ప్రదాత చేనేత**

భారతదేశ వస్త్ర సంప్రదాయం ప్రపంచానికే పేరెన్నికగన్నది. ఇది మన ప్రాచీన సాంస్కృతిక వారసత్వంలో అంతర్భాగం. నేతన్నల జీవితాల్లోని వ్యధలను కథలు, నవలలు, సినిమాలు వెలుగులోకి తెచ్చిన దృష్టాంతాలు చాలానే వున్నాయి. సమాజంలోని చేనేత వృత్తి జీవితాలను స్థితిగతులను, మానవ సంబంధాలు ఆర్థిక సంబంధాలుగా బలపడుతున్న స్థితిని 'ముత్యాల పందిరి' నవలలో పోరంకి దక్షిణామూర్తి మన కళ్లకు కడతారు. అలాగే 'మల్లేశం' సినిమాలో చేనేత జీవితాలకు అద్దం పడుతుంది. 'సచ్చేదాక సగం గుంత%శా% సచ్చినంక నిండు గుంత' వంటి సామెతలు చేనేత జీవిత అనుభవాల నుంచి వచ్చినవే. చిన్న చేపను పెద్ద చేప మింగినట్లుగా.. చేనేత మగ్గాలను మరమగ్గాలు మింగేశాయి. ఈ మర మగ్గాలను ఇప్పుడు ఆధునిక మగ్గాలు మింగేస్తున్నాయి. చేనేత కార్మికుల బతుకు దుర్భరంగా మారింది. 'కుమ్మరి వామిలో తుమ్మలు మొలిసెను/ కమ్మరి కొలిమిలో దుమ్ము పేరెను/ పెద్ద బాడిస మొద్దు బారినది/ సాలెల మగ్గం నడుగులిరిగినది/ చేతివృత్తుల చేతులిరిగిపాయే నా పల్లెల్లోన/ అయ్యో గ్రామ స్వరాజ్యం గంగలోన పాయే ఈ దేశంలోన' అంటాడు కవి గోరటి వెంకన్న. అనేక చేతివృత్తులు కాలగర్భంలో కలిసిపోతుంటే చేనేత రంగం కాలానికి ఎదురునిలిచి పోరాడుతోంది. అగ్గిపెట్టెలో ఇమిడే చీరను నేసి, ప్రపంచానికి చేనేత కళావైభవాన్ని చాటిచెప్పిన దేశంలో నేతన్నల జీవితం.. కష్టాలు, కన్నీళ్ల కలబోతగా మారింది.

రెండవ అతి పెద్ద ఉపాధి ప్రదాత చేనేత: దేశంలో వ్యవసాయం తర్వాత రెండవ అతి పెద్ద ఉపాధి ప్రదాత చేనేత. భారత ఆర్థిక వ్యవస్థకు గణనీయమైన సహకారాన్ని అందించే ఈ రంగంలో 70 శాతం పైగా చేనేత కార్మికులు, అనుబంధ కార్మికులు మహిళలే. కాబట్టి, మహిళా సాధికారతలో చేనేత రంగం కీలక పాత్ర పోషిస్తున్నది. ప్రభుత్వాలు చేనేత రంగాన్ని కాలం చెల్లిన రంగంగా భావిస్తూ.. వాటి పట్ల నిర్లక్ష్యం ప్రదర్శిస్తుండటంతో ఈ రంగం నానాటికీ క్షీణదశకు చేరుకుంటోంది. ఈ క్రమంలోనే చేనేత కార్మికుల ఆత్మహత్యలు చోటుచేసుకున్నాయి. అధికశాతం చేనేత కార్మికులు తమ నివాసాల్లోనో, చేనేత సహకార సంఘాల్లోనో పనిచేస్తున్నారు. చేనేత రంగ విశిష్టతను తెలియజేస్తూ%శా%ప్రతి యేడాది ఆగస్టు 7న 'జాతీయ చేనేత దినోత్సవం' జరుపుతున్నారు. 1905లో కలకత్తాలో ప్రారంభించిన స్వదేశీ ఉద్యమానికి గుర్తుగా ఈ రోజును ఎంచుకున్నారు. 'చేనేతకు మద్దతు ఇవ్వండి, మన సంప్రదాయాన్ని కాపాడండి' అనే థీమ్‌తో గతేడాది ఈ దినోత్సవాన్ని జరుపుకున్నారు. చేనేత రంగం విశిష్టతను తెలియజేస్తూ కార్మికుల గౌరవాన్ని ప్రతిబింబించేలా జాతీయస్థాయిలో ఏటా చేనేత కార్మికులకు 'సంత్‌కబీర్' అవార్డులను అందిస్తున్నారు. ఒకవైపు సింథటిక్ బట్టలు ఆధునిక వస్త్ర పరిశ్రమను ఆక్రమించుకుంటున్నాయి. ఈ పోటీ ప్రపంచంలో మన చేనేత వారసత్వాన్ని, కళా నైపుణ్యాన్ని ప్రభుత్వాలు ఎంతవరకు పరిరక్షిస్తున్నాయన్నది ప్రశ్నగా మిగిలింది.


చేనేత రంగంలో బలపడాలి: వాస్తవానికి, చేనేత రంగంలో బలపడాలంటే%శా% అరకొర ప్రోత్సాహకాల వల్లనో, జాతీయస్థాయిలో ఇచ్చే అవార్డుల వల్లనో అయ్యేపని కాదు. సగటు కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలి. ఈ రంగం నూలు కొనుగోలు నుంచి బట్ట అమ్మకం వరకు కొందరు ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో బందీగా వుంది.

## వైద్య చరిత్రలోనే అరుదైన అద్భుతం

### 30 ఏళ్లకు శిశువుగా మారిన పిండం..

సాధారణంగా సహజంగా సంతానం కలగని దంపతులు తల్లిదండ్రులుగా మారాలనుకుంటే, ఐవీఎఫ్ (ఇన్ విట్రో ఫెర్టిలైజేషన్) విధానాన్ని ఆశ్రయిస్తారు. ఈ ప్రక్రియలో భార్య అండాలు, భర్త వీర్యకణాలతో ప్రయోగశాలలో ఫలదీకరణ చేసి ఏర్పడిన పిండాన్ని గర్భాశయంలోకి ప్రవేశపెడతారు. కొన్ని సందర్భాల్లో, పిండాన్ని వెంటనే ప్రవేశపెట్టకుండా దీర్ఘకాలిక భద్రత కోసం ప్రత్యేకమైన విధానంతో శీతలీకరిస్తారు. సాంకేతికంగా వీటిని సంవత్సరాల పాటు నిల్వచేయడం సాధ్యమే. దీనిని క్రయోప్రిజర్వేషన్ అంటారు.ఈ విధానం ద్వారా పిండాలను -196 డిగ్రీల సెల్సియస్ వద్ద ద్రవ నత్రజనంలో నిల్వ చేస్తారు. సాంకేతికంగా పిండాలను పదేళ్లకుపైగా, ఎలాంటి నష్టమూ లేకుండా భద్రంగా నిల్వ చేయడం సాధ్యమే. కొన్ని సందర్భాల్లో, 20-30 ఏళ్లపాటు కూడా విజయవంతంగా నిల్వ చేసిన ఉదంతాలు ఇప్పుడిప్పుడే వెలుగులోకి వస్తున్నాయి.ఈ నేపథ్యంలోనే తాజాగా అమెరికాలో ఓ అద్భుతమైన ఘటన జరిగింది. దాదాపు 30 సంవత్సరా లుగా శీతలీకరించబడి ఉన్న ఓ పిండం మగ శిశువుగా జన్మించిందిఒహా యోకు చెందిన లిండ్సే, టిమ్ పియర్స్ అనే దంపతులు, ఏడేళ్లుగా సంతానం కోసం చేసిన ప్రయత్నాలు ఫలించకపోవడంతో పిండ దత్తత వైపు అడుగులు వేశారు. 1994లో లిండా ఆర్చర్డ్ అనే మహిళ ఐవీఎఫ్ ద్వారా నాలుగు పిండాలను రూపొందించగా, ఒకటి ఆమెకు సంతానం ఇచ్చింది. మిగిలిన మూడింటిని ఆమె సుదీర్ఘకాలం వరకు సురక్షితంగా నిల్వ చేశారు. వాటిని పరిశోధనకు లేదా ఇతరులకు దానం చేయడానికి నిరాకరించారు.

# డెంగీ బాధితుల్లో.. గుండె వైఫల్య ముప్పు ఎక్కువే



### సీఎల్ఎస్ కారణంగా అధిక ప్రమాదం

### 350 మంది రోగులపై ప్రభుత్వ వైద్యుల అధ్యయనం

హైదరాబాద్: డెంగీ రోగుల్లో క్యాపిలరీ లీకేజ్ సిండ్రోమ్(సీఎల్ఎస్) అంటే రక్తంలోని ప్లాస్మా లీకేజీ కారణంగా గుండె వైఫల్య ముప్పు ఎక్కువ అని తేలింది. మొత్తం 350 మంది రోగులపై అధ్యయనం చేయగా... సీఎల్ఎస్ కారణంగా 44 మంది(12.5 శాతం)లో గుండె వైఫల్యం ఉన్నట్లు గుర్తించారు. ఈ అధ్యయనం 2023 ఫిబ్రవరి నుంచి 2025 వరకు ఏపీలోని శ్రీకాకుళం గవర్నమెంట్ మెడికల్ కాలేజీలో నిర్వహించారు. హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రికి చెందిన డాక్టర్ చరణ్ తేజ, డాక్టర్ సౌమ్యరెడ్డి ఎనుగోలు, శ్రీకాకుళం ప్రభుత్వ వైద్య కళాశాల నుంచి పైడి శ్రీవత్సం, వైజాగ్ ఆంధ్ర మెడికల్ కాలేజీ నుంచి పైడి పూర్ణచంద్, కర్ణాటక గడగ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ నుంచి డాక్టర్ అరవింద్ సాయిరెడ్డి ఈ అధ్యయనంలో పాల్గొన్నారు. డెంగీ తగ్గుతున్న సమయంలోనే అప్రమత్తత అవసరం..డెంగీ రోగులకు హెమటోక్రిట్, సీరమ్ ఆల్బ్యూమిన్, ఎన్-ప్రొబీఎన్‌పీ, ట్రొపొనిన్, ఈసీజీ, ఈకోకార్డియోగ్రఫీ, ఛాతీ ఎక్స్‌రే వంటి పరీక్షలు నిర్వహించడం వల్ల గుండె వైఫల్య ప్రమాదం ఎక్కువ ఉన్నట్లు గుర్తించారు. డెంగీ సోకి జ్వరం తగ్గుతున్న సమయంలోనే ఎక్కువ అప్రమత్తత అవసరమని నిపుణులు చెబుతున్నారు. ఈ సమయంలో ప్లేట్‌లెట్లు పడిపోవడం, ప్లాస్మా లీకేజీ అయి బీపీ పడిపోయి..ఎక్కువ మందిలో మెదడు, కాలేయం, గుండె వైఫల్య ముప్పు పెరుగుతుందని హెచ్చరిస్తున్నారు. ప్లాస్మా లీకేజీ కారణంగా రక్తం చిక్కబడి అవయవా లకు సరఫరా తగ్గిపోతుంది. ఫలితంగా వాటి పనితీరుపై తీవ్ర ప్రభా వం పడుతుంది. ఇందులో భాగంగానే గుండెపై ఎక్కువ ముప్పు కన్పిస్తుందని తాజా అధ్యయనం ద్వారా స్పష్టమైంది. ఈ అధ్యయనంలో గుండె పంపింగ్ సామర్థ్యం 28 శాతం తగ్గినట్లు గుర్తించడమే కాకుండా...మయోకార్డిటిస్‌తో పాటు గుండె లయలో తేడాలు గుర్తించారు. ఇవి తీవ్రమైన గుండె వైఫల్యానికి సూచన అని వైద్యులు వివరించారు. ఈ నేపథ్యంలో సీఎల్ఎస్ ఉన్నట్లు గుర్తిస్తే వెంటనే అప్రమత్తం కావాలన్నారు. డెంగీలో తీవ్రమైన కడుపు నొప్పి, కాళ్ల వాపు, కళ్ల కింద నీళ్లు చేరడం, వాంతులు లాంటి లక్షణాలు కన్పిస్తే ప్లాస్మా లీకేజీగా గుర్తించాలి. గుండె వైఫల్యాన్ని సూచించే పలు బయో మార్కర్ పరీక్షల ద్వారా పరిస్థితిని అంచనా వేసి ముందే చికిత్స అందించవచ్చని అధ్యయనం ద్వారా వివరించారు.

# కష్టాల్లో పౌల్ట్రీ పరిశ్రమ.. సమస్యల్లో పెంపకందారులు

రాష్ట్రంలో వ్యవసాయ అనుబంధ రంగంగా ఉంటూ ఉపాధి, ఆదాయాలపరంగా పెద్దదైన కోళ్ల పెంపకం పరిశ్రమ.. పెను సమస్యలను ఎదుర్కొంటోందని భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి (ఐకార్), పౌల్ట్రీ పరిశోధన డైరెక్టరేట్ (డీపీఆర్) అధ్యయనంలో వెల్లడైంది. వ్యాధి నిర్ధారణ కేంద్రాలకు, వైద్య సిబ్బంది కొరత ఉందని, టీకాలు తగినన్ని అందుబాటులో లేవని గుర్తించింది. గుడ్లు, చికెన్ ధరలలో అస్థిరత్వం ఈ రంగం ఎదుగుదలకు ప్రతిబంధకంగా మారినట్టు డీపీఆర్ తాజా నివేదికను విడుదల చేసింది. దేశీయంగా కోళ్లు, గుడ్ల ఉత్పత్తి, మాంసం లభ్యతలో తెలంగాణ రాష్ట్రం ముందు వరుసలో ఉందని డీపీఆర్ వెల్లడించింది. ఈ క్రమంలోనే ఇక్కడ 5 లక్షల మంది ఉపాధి పొందుతున్నారని పేర్కొంది. దేశంలోని కోళ్లలో రాష్ట్రంలోనే 9.39 శాతం ఉన్నాయి. రోజుకు 1,397.2 టన్నుల చికెన్ ఉత్పత్తి అవుతుండగా.. సగటున 5.04 కోట్ల గుడ్లు ఉత్పత్తి అవుతున్నట్టు తేలింది. అయితే వాణిజ్య కోళ్ల పెంపకం ఆధునిక సాంకేతికత, శాస్త్రీయ విధానాలతో కొనసాగుతుండగా.. నాటుకోళ్ల పెంపకం అసంఘటితంగా ఉన్నట్టు వెల్లడించింది. నిర్వహణలోనూ సంరక్షణ, మార్కెటింగ్ సమస్యలు ఎదురవుతున్నట్టు అధ్యయనం గుర్తించింది. రాష్ట్రంలో దాణా, పోషక విలువల పరిశీలన, పోషకాహార లోపాన్ని గుర్తించడానికి అవసరమైన ప్రయోగశాలలు సైతం అందుబాటులో లేవన్నది. నాటుకోళ్ల ఉత్పత్తి లాభదాయకమైనప్పటికీ వాటి సంరక్షణ సమస్యగా మారింది.

వీటిని పెంచే ప్రాంతాలలో కుకలు, పిల్లులు, ఇతరత్రా జంతువుల వల్ల రైతులు పెంపకానికి వెనకాడుతున్నారు. పైగా వీటి గుడ్ల నిల్వకు శీతల గిడ్డంగుల సౌకర్యం లేక పెంపకందారులు ఎప్పటికప్పుడు వాటిని విక్రయిస్తున్నారు. అలాగే మొకజొన్న, సోయా వంటి దాణా ధరలు పెరగడంతో పెంపకం భారంగా మారింది. మార్కెట్ సైతం లాభసాటిగా లేదని వాపోతున్నారు. ఈ సవాళ్లను అధిగమించి, స్థిరమైన వృద్ధిని సాధించడానికి రాష్ట్ర ప్రభుత్వం పౌల్ట్రీ ఇండస్ట్రీకి తగినంత ప్రోత్సాహకాలు ఇవ్వాలని డీపీఆర్ శాస్త్రవేత్తలు రాజ్‌కుమార్, విజయ్‌కుమార్‌లు ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు.

# మీకు ఈ నట్స్ గురించి తెలుసా..?

## రోజూ గుప్పెడు తినండి చాలు, ఎన్నో లాభాలను పొందవచ్చు..!



బాదంపప్పు, పిస్తా, జీడిపప్పు.. ఇలా చాలా రకాల నట్స్ గురించి మనకు తెలుసు. కానీ మీరు ఎప్పుడైనా టైగర్ నట్స్ గురించి విన్నారా..? వీటిని మీరు సూపర్ మార్కెట్లలో చూసే ఉంటారు. కానీ వీటి పేరు టైగర్ నట్స్ అని మీకు తెలిసి ఉండదు. ఇతర నట్స్ లాగే ఈ నట్స్ కూడా మనకు అందుబాటులో ఉన్నాయి. వీటిని కూడామనం ఆహారంలో భాగం చేసుకోవచ్చు. టైగర్ నట్స్‌ను చుఫా లేదా ఎర్త్ ఆల్మండ్స్ అని పిలుస్తారు. అయితే ఇవి నట్స్ జాబితాకు చెందుతాయి. కానీ భూగర్భంలో పండుతాయి.

ఈ నట్స్ మీద ముడతలు పడినట్లు తొక్క ఉంటుంది. ఇవి కాస్త తియ్యగా, క్రీమ్ రుచిని కలిగి ఉంటాయి. సాధారణ నట్స్ అంటే అలర్జీ ఉన్నవారు టైగర్ నట్స్‌ను తీసుకోవచ్చు. టైగర్ నట్స్‌ను రోజూ గుప్పెడు మోతాదులో తింటే అనేక లాభాలు కలుగుతాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఈ నట్స్‌ను తింటుంటే పలు వ్యాధులు నయం అవుతాయని అంటున్నారు.


జీర్ణ వ్యవస్థ ఆరోగ్యానికి..:టైగర్ నట్స్‌లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణ వ్యవస్థనుఆరోగ్యంగా ఉంచుతుంది. పేగుల్లో మలం కదలికలు సరిగ్గా ఉండేలా చేస్తుంది. దీంతోమలబద్దకం తగ్గుతుంది. ఈ నట్స్‌లో రెసిస్టెంట్ స్టార్చ్ ఉంటుంది. ఇది కూడా ఫైబర్ లాగే పనిచేస్తుంది. ఈ నట్స్‌ను తింటే ప్రీ బయోటిక్ ఆహారంగా పనిచేస్తాయి. దీని వల్ల జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. దీంతో జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. టైగర్ నట్స్‌ను ఆహారంలో భాగం చేసుకుంటే జీర్ణ వ్యవస్థలో ఎంజైమ్‌ల ఉత్పత్తి మెరుగు పడుతుంది. ముఖ్యంగా అమైలేజ్, లైపేజ్, కాటలేజ్ అనే ఎంజైమ్‌లు ఉత్పత్తి అవుతాయి. ఇవి మనం తిన్న ఆహారాన్ని సులభంగా జీర్ణం అయ్యేలా చేస్తాయి. దీంతో గ్యాస్, కడుపు ఉబ్బరం, అజీర్తి తగ్గుతాయి.

గుండె సంరక్షణకు..: టైగర్ నట్స్‌ను తింటే మోనో అన్‌శాచురేటెడ్ కొవ్వులు లభిస్తాయి. ఇవి ఆరోగ్యకరమైన కొవ్వుల జాబితాకు చెందుతాయి. ఇవి శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి. మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. గుండె పోటు వచ్చే ప్రమాదం తగ్గుతుంది. టైగర్ నట్స్‌లో అర్జినైన్ అనే అమైనో యాసిడ్ ఉంటుంది.

ఇది రక్త నాళాలను వెడల్పుగా చేస్తుంది. దీంతో రక్త సరఫరా మెరుగు పడుతుంది. దీని వల్ల బీపీ నియంత్రణలో ఉంటుంది. హైబీపీ ఉన్నవారు రోజూ ఈ నట్స్‌ను తింటుంటే ఎంతగానో ప్రయోజనం ఉంటుంది. బీపీని అదుపులో ఉంచుకోవచ్చు. ఈ నట్స్‌లో విటమిన్ ఇ, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి గుండెను, రక్త నాళాలను సంరక్షిస్తాయి. ఆక్సీకరణ ఒత్తిడి, వాపులను తగ్గిస్తాయి. దీంతో గుండె సురక్షితంగా ఉంటుంది.


డయాబెటిస్ ఉంటే..: టైగర్ నట్స్‌లో అధికంగా ఉండే ఫైబర్ కారణంగా తిన్న ఆహారంలో ఉండే పిండి పదార్థాలు రక్తంలో నెమ్మదిగా గ్లూకోజ్‌గా మారుతాయి. దీంతో షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. ఈ నట్స్‌లో ఉండే ఆర్జినైన్ అనే సమ్మేళనం ఇన్సులిన్ ఉత్పత్తిని పెంచుతుంది. శరీరం ఇన్సులిన్‌ను మెరుగ్గా ఉపయోగించుకునేలా చేస్తుంది. దీని వల్ల షుగర్ లెవల్స్ తగ్గుతాయి. డయాబెటిస్ నియంత్రణలో ఉంటుంది. టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారు ఈ నట్స్‌ను రోజూ తింటుంటే ఫలితం ఉంటుంది. టైగర్ నట్స్‌లో విటమిన్ సి, ఇ అధికంగా ఉంటాయి. అలాగే యాంటీ ఆక్సిడెంట్లు సైతం ఎక్కువగానే ఉంటాయి, ఇవి ఇన్ ఫెక్షన్లను తగ్గిస్తాయి. ఈ నట్స్‌లో అధికంగా ఉండే జింక్, ఐరన్ రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తాయి. టైగర్ నట్స్‌లో యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఉంటాయి. అందువల్ల ఈ నట్స్‌ను తింటే బ్యాక్టీరియా ఇన్ ఫెక్షన్లు తగ్గుతాయి. ఇలా టైగర్ నట్స్‌ను రోజువారి ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.

# ఆశాదీపం



రామాపురం అనే చిన్న పల్లెటూరిలో, కష్టపడి పనిచేసే రాముడు అనే రైతు ఉన్నాడు. అతని ఊరికి నీటి సమస్య ఉంది. అక్కడి పంట నేలంతా వర్షాలు సరిగా కురవక, ఎండిపోయి బీటలు వారేది. పొలాలు పచ్చబడక, రైతులు కన్నీరు పెట్టేవారు. రాముడికి శుభోద్ అనే పదేళ్ల కొడుకు ఉన్నాడు. శుభోద్ చిన్నవాడే అయినా, ఊరి కష్టాన్ని అర్థం చేసుకునేంత సున్నితమైన మనసున్నవాడు. వర్షం పడినప్పుడల్లా, ఇంటి పైకప్పుల నుంచి కారిపోయే నీటిని చూసి, 'అయ్యో, ఇంత నీరు వృథాగా పోతోందే!' అని బాధపడేవాడు. ఒక రోజు ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. తన పెంకుటింటి పైనుండి నీరు పెద్ద ధారల్లా కిందకు దూకుతోంది. శుభోద్ ఆ ధారను చూస్తూ ఉండగా, మెరుపులాంటి ఆలోచన ఒకటి అతని మదిలో మెరిసింది. వెంటనే తండ్రి దగ్గరికి వెళ్లి 'నాన్నా! మన ఇంటి పైకప్పు మీద పడే వర్షపు నీటిని ఒక గుంట తవ్వి అందులో నిల్వ పెట్టుకుంటే బాగుంటుంది కదా?' అని చెప్పాడు. మరుసటి రోజే, తండ్రీకొడుకులు ఇద్దరూ కలిసి పని మొదలుపెట్టారు. ఇంటి పక్కన పెద్ద గుంట తవ్వారు. నీటిని గుంటలోకి మళ్ళించడానికి కొన్ని పాత పైపులను, పెంకులను ఉపయోగించి ఒక చిన్న కాలువను నిర్మించారు. ఆ రోజు రాత్రే మళ్ళీ భారీ వర్షం కురిసింది. తెల్లారి ఉదయం లేచి చూస్తే, వారి శ్రమకు తగ్గ ఫలితం కనిపించింది. గుంట వర్షపు నీటితో నిండి, ఉంది. ఈ విషయం క్రమంగా ఊరంతా పాకింది. శుభోద్ ఆలోచనను విని గ్రామస్తులు ఆశ్చర్య పోయారు. ప్రతి ఇంట్లోనూ గుంటలు తవ్వి, వర్షపు నీటిని నిల్వ చేసుకోవడం మొదలుపెట్టారు. కొద్ది కాలంలోనే రామాపురం నీటి సమస్య నుంచి పూర్తిగా బయటపడింది. ఎండిన పొలాలు పచ్చ బడ్డాయి, రైతుల ముఖాల్లో చిరునవ్వులు వికసిం చాయి. శుభోద్ చిన్న ఆలోచన రామపురం ప్రజల జీవితాలలో కొత్త వెలుగు నింపింది.

# థైరాయిడ్‌ను నిర్లక్ష్యం చేయొద్దు



నేటి రోజుల్లో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల్లో థైరాయిడ్ ప్రధానమైంది. ఇది చాలా సున్నితమైన సమస్య. దీనిని నిర్లక్ష్యం చేస్తే అనేక కాంప్లికేషన్స్ ఎదురవుతాయి. అందుకే ముఖ్యంగా మహిళలు ఆరోగ్యం విషయంలో అనేక జాగ్రత్తలు తీసుకోవాలి. థైరాయిడ్ ఉన్నట్లుగా తెలిసిన తర్వాత డాక్టరు సూచనలు పాటించటం ముఖ్యం. మందుల వాడకం, తినే ఆహారం విషయంలోనూ కొన్ని జాగ్రత్తలు పాటించటం అత్యుత్తమం. అందుకే ఒత్తిడులకు దూరంగా ఉంటూ ప్రతిరోజూ కొంత సమయమైనా వ్యాయామానికి కేటాయించాలి. తద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. థైరాయిడ్‌ను క్రమంగా తగ్గించుకోవచ్చు.

శరీర జీవక్రియలన్నీ సక్రమంగా జరగాలంటే థైరాయిడ్ గ్రంథి సరిగ్గా పని చేయాలి. థైరాయిడ్ గ్రంథి నుంచి విడుదలైన హార్మోన్లు రక్తప్రవాహంలో కలిసి చాలా కీలకమైన జీవక్రియలను నిర్వహిస్తుంటాయి. శ్వాసవ్యవస్థ, గుండె, నాడీ, జీర్ణవ్యవస్థ, సంతానోత్పత్తి వ్యవస్థ%% ఇలా చాలా వాటిపై థైరాయిడ్ హార్మోన్ ప్రభావం ఉంటుంది. శరీరం శక్తిని వినియోగించుకునేందుకు, వెచ్చగా ఉండేందుకు, మెదడు, గుండె, కండరాలు, ఇతర అవయవాలు సక్రమంగా పని చేసేందుకు అవసరమైన హార్మోన్లను ఈ గ్రంధి ఉత్పత్తి చేస్తుంది. నిశ్చల జీవనశైలి, చెడు ఆహార అలవాట్లు, శారీరక శ్రమ లేకపోవడం, అయోడిన్ లోపం, ఆటో ఇమ్యూనిటీ కారణంగా థైరాయిడ్ సమస్యలు వచ్చే అవకాశం ఉంది. థైరాయిడ్ సమస్య ఉంటే.. జీవక్రియలు సజావుగా జరగడానికి సరిపడ థైరాక్సిన్ హార్మోన్‌ను థైరాయిడ్ గ్రంథి ఉత్పత్తి చేయలేదు. హైపోథలామస్, పిట్యూటరీ, థైరాయిడ్ వ్యవస్థలలో మార్పులు రావడం వల్ల థైరాయిడ్ గ్రంధి పనితీరులో మార్పులు వచ్చి.. హైపర్ థైరాయిడిజమ్, హైపోథైరాయిడిజం వంటి సమస్యలు వస్తాయి. థైరాయిడ్ కారణంగా బరువు పెరగడం లేదా తగ్గడం, జుట్టు రాలడం, అలసట, నెలసరి సక్రమంగా రాకపోవడం, గర్భం దాల్చకపోవడం.. వంటి ఎన్నో సమస్యలు ఎదురవుతుంటాయి.

శరీర విధులపై ప్రభావం: థైరాయిడ్ గ్రంథి మెడ మధ్య స్వరపేటిక క్రింద భాగాన, కాలర్ ఎముక పైన సీతాకోక చిలుకను పోలిన ఆకారంలో ఉంటుంది. శరీరం పనితీరుకు అవసరమైన హార్మోన్లను ఉత్పత్తి చేస్తుంది. ఈ గ్రంథి ద్వారా స్రవించే హార్మోన్ల కారణంగానే మానవ శరీరంలో జీవక్రియలు, అభివృద్ధి సక్రమంగా జరుగుతాయి. థైరాయిడ్ గ్రంథిలో ఏదైనా సమస్య ఏర్పడితే అది మొత్తం శరీర విధులను ప్రభావితం చేస్తుంది. థైరాయిడ్ వ్యాధి ఒక దీర్ఘ కాలిక సమస్య. ఈ వ్యాధితో బాధపడే వారు అనేక ఆరోగ్య సమస్యలను (హృదయ స్పందన రేటు, మానసిక స్థితి, శరీరంలో శక్తి స్థాయిలు, జీవక్రియలు, ఎముకల ఆరోగ్యం, గర్భధారణ, శరీర ఉష్ణోగ్రత, కొవ్వు నియంత్రణ) ఎదుర్కోవాల్సి ఉంటుంది. థైరాయిడ్ వ్యాధి అనేది లింగం, వయస్సుతో సంబంధం లేకుండా ఎవరికైనా రావొచ్చు. అయితే ఈ సమస్య మగవారి కంటే ఆడవారిలోనే దాదాపు రెండింతలు ఎక్కువగా కనిపిస్తుంది.

డిఎస్‌హెచ్‌తో నిర్ధారణ: థైరాయిడ్ గ్రంథి ముఖ్యంగా రెండు ప్రధాన హార్మోన్లను థైరాక్సిన్ (టి-4), ట్రైయోడోథైరోనిన్ (టి-3)ని తయారు చేస్తుంది. టి 3, టి 4 హార్మోన్లు అనేవి మన శరీరంలోని అవయవాల జీవక్రియలకు సంబంధించిన హార్మోన్లు. ఈ హార్మోన్లు శరీరంలోని ప్రతి కణాన్ని ప్రభావితం చేస్తాయి. టి3, టి 4 తయారీకి టిఎస్‌హెచ్ (థైరాయిడ్ స్టిములేటింగ్ హార్మోన్) అనేది అవసరం. ఎప్పుడైతే శరీరంలో టి 3, టి 4 తగ్గుతాయో, అప్పుడు వీటి ఉత్పత్తిని పెంచడానికి టిఎస్‌హెచ్ విడుదల అవుతుంది. ముఖ్యంగా థైరాయిడ్ స్టిమ్యులేటింగ్ హార్మోన్ల స్థాయిని తెలుసుకోవడానికి టిఎస్‌హెచ్ పరీక్ష నిర్వహిస్తారు. టిఎస్‌హెచ్ సాధారణ స్థాయి పిఐయు/ ఎంల్ 0.35-5.50 సిఎల్ఐఎ వరకూ టిఎస్‌హెచ్ ఉంటుంది. 5.5 దాటితే టిఎస్‌హెచ్ స్థాయిని హైపోథైరాయిడ్‌గా పరిగణిస్తారు. అదేవిధంగా టిఎస్‌హెచ్ స్థాయి 0.4 ఎం యు/ ఎల్‌కంటే తక్కువగా ఉంటే హైపర్ థైరాయిడ్‌గా పరిగణిస్తారు.

ఈ జాగ్రత్తలు తీసుకోవాలి: శరీరంలో థైరాయిడ్ హార్మోన్ అధికంగా ఉత్పత్తి అయినప్పుడు 'హైపర్ థైరాయిడిజం', అదేవిధంగా థైరాయిడ్ హార్మోన్ తక్కువ పరిమాణంలో ఉత్పత్తి అయినప్పుడు 'హైపోథైరాయిడిజం' సమస్యల భారిన పడతారు.

డాక్టర్‌ను సంప్రదించటం మేలు: థైరాయిడ్ గ్రంథిలో వాపు లేదా అసౌకర్యంగా ఉన్నట్లు అయితే వైద్యులను సంప్రదించడం చాలా అవసరం. ఒకవేళ రక్త పరీక్షలో బాగున్నప్పటికీ గొంతు ముందు భాగంలో గడ్డ లాగా, లేక వాపు లాగా ఉంటే, నిర్లక్ష్యం చేయకుండా వైద్యుల సలహా మేరకు వెంటనే గొంతు స్కాన్ చేయించడం వంటివి చేయాలి. అవసరమైతే ఆ వాపుకు (ఎఫ్ఎన్ఎసి)

పరీక్ష వంటివి కూడా తప్పక చేయించాలి. కుటుంబంలో గాయిటర్ లాంటి థైరాయిడ్ జబ్బు ఉన్నవాళ్లు అతిగా ఫ్రైడ్, ప్రాసెస్డ్ ఫుడ్స్, సోయా ఉత్పత్తి ఆహారం, క్యాబేజీ తినడం వంటి విషయాల్లో జాగ్రత్తలు తీసుకోవాలి. తీసుకోవాల్సిన జాగ్రత్తలు: ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించాలి.



# పేపర్ బ్యాగ్ తయారీతో భారీగా ఆదాయాలు

రోజులు మారుతున్నాయి, మారిన కాలానికి అనుగుణంగా వ్యాపార ఆలోచనల్లోనూ మార్పులు వస్తున్నాయి. మార్కెట్ అవసరాలతో పాటు, మార్కెట్లో ట్రెండీ బిజినెస్‌ను స్టార్ట్ చేయడం వల్ల భారీగా లాభాలు ఆర్జించవచ్చు. ప్రస్తుతం ప్రభుత్వాలు ప్లాస్టిక్స్ వినియోగాన్ని భారీగా తగ్గిస్తున్నాయి. ఇందులో భాగంగానే ప్లాస్టిక్ కవర్స్‌పై నిషేధం విధించారు. ఈ క్రమంలోనే పేపర్ బ్యాగ్‌లకు డిమాండ్ పెరుగుతోంది. చిన్న చిన్న దుకాణాలు మొదలు, పెద్ద పెద్ద షాపుల వరకు పేపర్ బ్యాగులను ఉపయోగిస్తున్నారు. ఈ పేపర్ బ్యాగుల తయారీ వ్యాపారాన్ని ప్రారంభిస్తే మంచి లాభాలు ఆర్జించవచ్చు. ఇంతకీ పేపర్ బ్యాగ్‌ల తయారీకి ఎంత ఖర్చు అవుతుంది.?

Printed by SREE SESHA SAI ENTERPRISES Published by KANDADI MAHENDER REDDY on behalf of KANDADI MAHENDER REDDY, Printed at MEDCHAL MALKAJGIRI and Published at Flat no.101, Ushodaya Towers, IDA Jeedimetla, Quthbullapur, Editor : KANDADI MAHENDER REDDY, RNI NO ; TGTEL/25/A0880, Chief Editor : Mare Chinna Babu CONTACT : 9490617567, 94906 17666